సంపుటి : 10
సంచిక : 03
మంగళవారం
29 సెప్టెంబర్ 2026
పేజీలు : 12
వెల : 2/-

E-PAPER

# విశ్వం వాయిస్

10 YEARS CELEBRATING

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY.

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT

CERCULATED AT : • WEST GODAVARI • VISAKHAPATNAM • SRIKAKULAM • VIJAYANAGARAM • VIJAYAWADA • HYDERABAD • BANGLORE • CHENNAI, • DELHI • MUMBAI • TIRUPATHI • ANANTAPUR • GUNTUR • KADAPA • KHAMMAM • KARIMNAGAR • KURNOOL • NELLORE • NIZAMABAD • ONGOLE



Contact For Ads:
7579339999

చిత్తూరు జిల్లాలో మరోసారి

## ఏనుగుల సంచారం

### అధికారులను అప్రమత్తం చేసిన పవన్ కల్యాణ్



**చిత్తూరు, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను, రైతులను భయాందోళనలకు గురిచేస్తున్న ఏనుగుల గుంపును వెంటనే అడవిలోకి సురక్షితంగా మళ్లించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ముసలమడుగు శిబిరం నుంచి కుంకీ ఏనుగులను రంగంలోకి దించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. సోమవారం పడిపుట్లబైలు సమీపంలో ఏనుగుల సంచారంపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత 15 రోజులుగా 11 ఏనుగులతో కూడిన గుంపు, దాని నుంచి విడిపోయిన మరో రెండు ఏనుగులు పడిపుట్లబైలు పంచాయతీ పరిధిలోని పుండ్లవల్లపల్లి, నడింపల్లి, కొండకిందపల్లి గ్రామాల్లో సంచరిస్తున్నాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఏనుగులు వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం మిగతా .. 2లో..

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న లోకేష్

- 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో 372 మందికి పట్టాల పంపిణీ
- కుంచనపల్లిలో లబ్ధిదారులకు పత్రాలు అందజేసిన మంత్రి నారా లోకేశ్
- నియోజకవర్గంలో 80 శాతం పట్టాల సమస్య పరిష్కారమైందన్న మంత్రి
- రెండు విడతల్లో రూ.2 వేల కోట్ల విలువైన భూములకు శాశ్వత హక్కులు
- ఎన్నికల హామీ మేరకు దీర్ఘకాలిక సమస్యకు లోకేశ్ పరిష్కారం



**మంగళగిరి, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నారు. 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి మండలం కుంచనపల్లిలో 372 మంది లబ్ధిదారులకు ఆయన ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. శ్రీ శ్రీనివాస కన్వెన్షన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రభుత్వ భూముల్లో చాలాకాలంగా నివసిస్తున్న పేదలకు శాశ్వత హక్కు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో దాదాపు 80 శాతం పట్టాల సమస్యను ఇప్పటికే పరిష్కరించామని తెలిపారు. మిగిలిన కేంద్ర ప్రభుత్వ భూముల సమస్యల పరిష్కారం కోసం సంప్రదింపులు జరుపుతున్నామని మిగతా .. 2లో..

ఆరో తరగతికి త్రిభాషా విధానం నుంచి

## మినహాయింపు ఇవ్వాలి

సుప్రీం కోర్టు



**సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** సీబీఎస్ఈ బోర్డు పరిధిలో ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్న విద్యార్థులకు త్రిభాషా విధానం నుంచి మినహాయింపు ఇవ్వాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. ఈ ఏడాది 7, 8, 9వ తరగతి విద్యార్థులకు కల్పించినట్లుగానే ఈ విధానం నుంచి ఆరో తరగతికి కూడా మినహాయింపు ఇవ్వాలని ఆదేశించింది. 2027 ఏప్రిల్ 1 నుంచి మిగతా .. 2లో..

విశాఖలో పీజీ వైద్య విద్యార్థిని

## ఆత్మహత్య

**విశాఖపట్నం, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** విశాఖపట్నం నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఉన్నత చదువుల కోసం నగరానికి వచ్చిన ఓ వైద్య విద్యార్థిని తన జీవితాన్ని అర్ధాంతరంగా ముగించింది. ఆంధ్రా మెడికల్ కాలేజీ (ఏఎంసీ)లో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న శ్రావణి (22) అనే యువతి సోమవారం ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళితే, హైదరాబాద్‌కు చెందిన శ్రావణి విశాఖ ఏఎంసీలో పీజీలో చేరింది. నగరంలోని త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చినవాల్తేరులో ఓ ఇంట్లో అద్దెకు ఉంటోంది. సోమవారం ఉదయం ఆమె తన గదిలో ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య మిగతా .. 2లో..

భారీ వర్షాలకు ఏపీలో

## 44 వేల హెక్టార్లలో పంట నష్టం

**బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండంతో ఏపీలో పంటలకు తీవ్ర నష్టం**
**రాష్ట్రవ్యాప్తంగా 2,405 కిలోమీటర్ల రోడ్లు ధ్వంసం**
**రోడ్ల పునరుద్ధరణకు సుమారు రూ.1,498 కోట్లు అవసరమని ప్రభుత్వం వెల్లడి**
**పంట నష్టాన్ని పక్కాగా అంచనా వేయాలని అధికారులకు మంత్రుల ఆదేశాలు**



**అమరావతి, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా కురిసిన భారీ వర్షాలు ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. రాష్ట్రవ్యాప్తంగా వేల హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలు దెబ్బతినగా, వేల కిలోమీటర్ల మేర రహదారులు ధ్వంసమయ్యాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో పంటలు, మౌలిక సదుపాయాలకు కలిపి రూ.1,500 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్టు తెలుస్తోంది. నష్టాన్ని అంచనా వేసి, సహాయక చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది.

**పంట నష్టంపై పక్కాగా లెక్కలు తీయాలి: మంత్రి అచ్చెన్నాయుడు**

భారీ వర్షాల వల్ల జరిగిన పంట నష్టంపై మిగతా .. 2లో..

పేదల గుండెకు

## మరింత ప్రభుత్వ భరోసా

**తిరుపతి, నెల్లూరు, శ్రీకాకుళంలో కొత్త క్యాథ్‌ల్యాబ్‌లు**
**గుండె వైద్య పరికరాల కోసం రూ.34 కోట్ల వ్యయం**
**మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి**



**అమరావతి, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో గుండె సంబంధిత వైద్య సేవలను మరింత విస్తరించి, పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. గుండె జబ్బులకు వైద్యం కోసం పేదలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే అవసరమైన వైద్య సేవలు అందేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా మంత్రి ఈ వివరాలు వెల్లడించారు. ప్రతి ఏటా సెప్టెంబరు 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 2026లో ప్రపంచ హృదయ సమాఖ్య "డోంట్ మిస్ ఎ బీట్" అనే మిగతా .. 2లో..

కూటమి పాలనతోనే

## రాష్ట్రానికి శ్రీరామరక్ష

**మరో 15-20 ఏళ్లు కూటమి పాలన ఉంటే సంపూర్ణ అభివృద్ధి**
**వైసిపి పార్టీకి శాశ్వత సమాధి కడితేనే ఇది సాధ్యం**
**చీమకుర్తిలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**



**చీమకుర్తి, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి పాలనతోనే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. సోమవారం ప్రకాశం జిల్లా చీమకుర్తిలో కారుమంచి మేజర్ కెనాల్ జల హారతి మిగతా .. 2లో..

విజయవాడ సీఐ అలీ

## మృతిలో కొత్త కోణం

అనుమానాస్పద మృతిగా కేసు నమోదు



**విజయవాడ, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడలో బందోబస్తు విధుల్లో అస్వస్థతకు గురై మరణించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) షేక్ అహ్మద్ అలీ (54) మృతి కేసు అనూహ్య మలుపు తిరిగింది. ఇది సహజ మరణం కాదని, తోపులాటలో ఆయన కిందపడిపోవడమే మృతికి కారణమని తోటి సిబ్బంది ఆరోపించడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కానిస్టేబుల్ సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్యనారాయణపురం పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. విజయవాడలో మిగతా .. 2లో..

## ఇప్పుడు గుజరాత్ వర్సెస్ దేశం

**కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు**
**రాహుల్ గాంధీని కలిశాకే కాంగ్రెస్‌లో చేరానన్న రేవంత్**
**తెలంగాణ అభివృద్ధికి మోదీ సర్కార్ సహకరించడం లేదని విమర్శ**



**ఢిల్లీ, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సంచలన ఆరోపణలు చేశారు. ప్రస్తుతం దేశంలో ఉత్తర, దక్షిణ భారత్ మధ్య కాకుండా, 'గుజరాత్ వర్సెస్ దేశం' అన్నట్లుగా పరిస్థితులు నెలకొన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. అసోంకు చెందిన ఓ దినపత్రిక "భారత్ తదుపరి అధ్యాయం" మిగతా .. 2లో..

## చిన్నారులకు బంగారు ఉంగరాలు తొడిగిన విజయ్ మామ

**మేనిఫెస్టో హామీని నెరవేర్చిన తమిళనాడు సీఎం**




**చెన్నై, సీ.ఎస్.న్యూస్:** తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్ తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మరొక సంచలన హామీని అధికారంలోకి రాగానే నెరవేర్చారు. రాష్ట్రం లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించిన ప్రతీ చిన్నారికీ ఒక గ్రాము బంగారు ఉంగరం అందజేసే ప్రతిష్టాత్మక పథకానికి సోమవారం శ్రీకారం మిగతా .. 2లో..

మచిలీపట్నం-కర్నూలు మధ్య

## కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు

కేంద్రం ఆమోదం



**అమరావతి, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా, రాయలసీమ ప్రాంతాల మధ్య ప్రయాణించే వారికి భారతీయ రైల్వే శుభవార్త అందించింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని మచిలీపట్నం, కర్నూలు సిటీ మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసును ప్రారంభించేందుకు ఆమోదం తెలిపింది. ఈ రైలు విజయవాడ, గుడివాడ, నంద్యాల మీదుగా మిగతా .. 2లో..

## అమెరికాతో అంతిమ యుద్ధానికి సిద్ధం : ఇరాన్



**సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు.. అదే స్థాయిలో ఇరాన్ స్పందనతో పశ్చిమాసియా యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియని అనిశ్చితి నెలకొంది. అంతర్జాతీయ వాణిజ్యంలో కీలకమైన హార్మూజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు చేసిన ప్రతిపాదనలు ట్రంప్ తిరస్కరించడంతో ఇరాన్ నుంచి స్ట్రాంగ్ వార్నింగ్ వచ్చింది. అమెరికాతో తాము అంతిమయుద్ధానికి సిద్ధంగా ఉన్నామని ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ అంతర్జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రకటించారు. "యుద్ధాన్ని తిరిగి ప్రారంభించేందుకు మేం పూర్తి సిద్ధంగా ఉన్నాం. ఒకవేళ అది అంతిమ యుద్ధానికి దారితీసినా మేం ఎదుర్కొంటాం. అదే సమయంలో చర్చలకూ మేం సిద్ధమే. ఏది జరగాలన్నది ట్రంప్ చేతిలోనే ఉంది" అని అరాగ్చీ అన్నారు. హార్మూజ్‌ను తిరిగి తెరిచే ప్రతిపాదనలను ట్రంప్ బహిరంగంగా తిరస్కరించడంపై స్పందించారు. ఈ అంశంపై దౌత్యమార్గాల ద్వారా తమకు ఎలాంటి కమ్యూనికేషన్ లేదని చెప్పారు. "అక్రమంగా ఫ్రీజ్ చేసిన మా డబ్బులు, ఆస్తులు మాకు కావాలి. మా చమురును మేం అమ్ముకోగలిగే పరిస్థితి ఉండాలి. ఘర్షణలు మిగతా .. 2లో..

## భారత కోస్ట్‌గార్డ్ సాహసం

**సముద్రంలో తప్పిన భారీ ప్రమాదం**



**సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత కోస్ట్‌గార్డ్ సమయస్ఫూర్తితో సముద్రంలో భారీ ప్రమాదం తప్పింది. ఒకవైపు ఇంజిన్ వైఫల్యం, మరోవైపు లీకేజీ కారణంగా బాలాస్ట్ ట్యాంక్‌లోకి నీరు చేరడంతో సముద్రంలో అస్థిరంగా మారిన ఓ విదేశీ నౌకను నీటమునగకుండా కాపాడింది. ఒడిశాలోని పారాదీప్ తీరానికి సుమారు 37 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఐసీజీ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఎంటీ సీగల్ 9 అనే నౌక 23 మంది సిబ్బంది, 9,000 మెట్రిక్ టన్నుల పామాయిల్ లోడ్‌తో ఒడిశాకు వస్తోంది. అయితే.. ఆదివారం ప్రధాన ఇంజిన్ ఫెయిలయ్యింది. దీనికి తోడు బాలాస్ట్ ట్యాంక్‌లోకి నీరు వేగంగా ప్రవేశించడంతో.. నౌక ప్రమాదకరంగా ఒకవైపు వంగిపోయింది. దీంతో అప్రమత్తమైన సిబ్బంది.. అత్యవసర సాయం కోరుతూ భారత కోస్ట్‌గార్డ్‌ను సంప్రదించారు. స్పందించిన ఐసీజీ వెంటనే మిగతా .. 2లో..



(మొదటిపేజీ తరువాయి)

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న లోకేష్

వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం పేదల దశాబ్దాల కలను నెరవేరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం కింద ఇప్పటివరకు రెండు విడతలుగా పట్టాల పంపిణీ పూర్తి చేశారు. తొలి విడతలో 3,002 మందికి, రెండో విడతలో 2,634 మందికి పట్టాలు అందజేశారు. ఈ రెండు విడతల్లో కలిపి సుమారు రూ. 2 వేల కోట్ల విలువైన భూములకు ఉచితంగా శాశ్వత హక్కులు కల్పించారు. అటవీ, ఇరిగేషన్, రెవెన్యూ, దేవాదాయ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల పరిధిలోని భూముల సమస్యలను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంత్రి లోకేశ్ ఈ కార్యక్రమాన్ని వేగంగా అమలు చేస్తున్నారు.

## ఏనుగుల సంచారం

ప్రకారం, ఒక ఏనుగుల గుంపు రహదారి దాటి మంగళంపేట బీట్‌లోకి ప్రవేశించగా, మరో రెండు ఏనుగులు చిత్తూరు వైపు కదులుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ ఏనుగుల సంచారం వల్ల పాకాల, పులిచెర్ల, చంద్రగిరి మండలాల ప్రజలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మానవ-ఏనుగు ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. "ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. అటవీ, పోలీసు, రెవెన్యూ, విద్యుత్ శాఖలు, హనుమాన్ బృందాలు సమన్వయంతో పనిచేయాలి. క్షేత్రస్థాయి బృందాలు నిరంతరం నిఘా ఉంచి, ప్రమాదం పొంచి ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఏనుగుల వల్ల పంట నష్టపోయిన రైతులకు తక్షణం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూసుకుంటూనే, ఏనుగులను సురక్షితంగా తిరిగి అటవీ ప్రాంతంలోకి మళ్లించే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు ప్రజల భద్రత, పంటల పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఉద్ఘాటించారు.

## మినహాయింపు ఇవ్వాలి

త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని సూచించింది. సీబీఎస్ఈ త్రిభాషా విధానంలోని అంశాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా ఈ ఆదేశాలు జారీ చేసింది. (త్రిభాషా విధానమంటే విద్యార్థులు మూడు భాషలను అభ్యసించాలి. అందులో రెండు కచ్చితంగా భారతీయ భాషలై ఉండాలి. మూడో భాషగా ఏదేనీ విదేశీ భాషను ఎంపికచేసుకోవచ్చు.) అకస్మాత్తుగా సీబీఎస్ఈ భాషా విధానం మార్చడంపై సుప్రీం కోర్టు పలు ప్రశ్నలు లేవనెత్తింది. ఇప్పటికే ఇతర భాషలు ఎంచుకున్న విద్యార్థులు మధ్యలో మరో భాషకు మారాలంటే ఇబ్బంది పడే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఈ విషయంపై పిటిషన్ దాఖలు చేసిన పాఠశాలలను సంప్రదించి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆదేశించారు.

## విశాఖలో పీజీ వైద్య విద్యార్థిని ఆత్మహత్య

చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎస్ఐ శకుంతల ఆధ్వర్యంలో పోలీసులు పరిసరాలను పరిశీలించి, కేసు నమోదు చేశారు. శ్రావణి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్) మార్చురీకి తరలించారు. ఉన్నత భవిష్యత్తు ఉన్న వైద్య విద్యార్థిని ఇలా ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా విషాదాన్ని నింపింది.

## విజయవాడ సీఐ అలీ మృతిలో కొత్త కోణం

సచివాలయ ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో బందోబస్తు విధుల్లో ఉన్న సీఐ అలీని ఆందోళనకారులు నెట్టేశారని, ఈ తోపులాటలో ఆయన కిందపడిపోయారని కానిస్టేబుల్ సుధాకర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. కిందపడిన తర్వాత ఆయనకు తీవ్రమైన శ్వాస ఇబ్బందులు తలెత్తాయని, ఆ తర్వాతే గుండెపోటుకు గురయ్యారని తెలిపారు. ఈ ఫిర్యాదుతో సీఐ మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ఘటన జరిగిన తీరుపై విచారణ ప్రారంభించారు.

**అంతకుముందు ఏం జరిగిందంటే..**

ఆదివారం స్వర్ణ గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగుల నిరసనల నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటల నుంచే సీఐ అలీ విధుల్లో ఉన్నారు. ధర్నాచౌక్/అలంకార్ సెంటర్ వద్ద విధుల్లో ఉండగా, ఆయనకు స్వల్పంగా ఛాతీలో నొప్పి వచ్చింది. వెంటనే సూర్యారావుపేటలోని ఓ ఆసుపత్రికి వెళ్లి పరీక్ష చేయించుకున్నారు. అక్కడ కాస్త ఉపశమనం లభించడంతో తిరిగి విధుల్లో చేరారు. అలంకార్ సెంటర్ వద్ద సుమారు 10 నిమిషాల పాటు నిలబడిన తర్వాత ఆయన మరోసారి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే సిబ్బంది ఆయన్ను జీపులో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే స్పృహ కోల్పోయారు. ఆయన్ను ఆంధ్ర హార్ట్ అండ్ బ్రెయిన్ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించారు. అయితే, అప్పటికే ఆయన గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రస్తుతం కానిస్టేబుల్ ఫిర్యాదు నేపథ్యంలో పోలీసులు ఈ కేసును కొత్త కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఘటన జరిగిన సమయంలో అక్కడి పరిస్థితులు, తోపులాట వాస్తవాలు, సీసీటీవీ ఫుటేజీ వంటి వివరాలను సేకరించే పనిలో నిమగ్నమయ్యారు.

## మచిలీపట్నం-కర్నూలు మధ్య కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు

ప్రయాణిస్తూ కీలక ప్రాంతాలను కలుపుతుంది. సుమారు 499 కిలోమీటర్ల దూరం ప్రయాణించే ఈ సర్వీసు, వారానికి మూడు రోజుల చొప్పున రెండు దిశల్లోనూ అందుబాటులో ఉండనుంది. వివరాల్లోకి వెళితే.. ఈ రైలు మచిలీపట్నం నుంచి కర్నూలుకు సోమ, బుధ, శనివారాల్లో ఈ రైలు నడవనుంది. మచిలీపట్నంలో సాయంత్రం 4:55 గంటలకు బయలుదేరి, రాత్రంతా ప్రయాణించి మరుసటి రోజు ఉదయం 5:45 గంటలకు కర్నూలు సిటీకి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో, కర్నూలు సిటీ నుంచి మంగళ, గురు, ఆదివారాల్లో ఉదయం 9:30 గంటలకు బయలుదేరి అదే రోజు రాత్రి 9:35 గంటలకు మచిలీపట్నం చేరుకుంటుంది. ఈ సమయాలు రాత్రి ప్రయాణికులకు, అలాగే పగటిపూట ప్రయాణించాలనుకునే వారికి అనుకూలంగా ఉన్నాయి. ఈ రైలు సర్వీసుకు గుడివాడ, విజయవాడ, నరసరావుపేట, వినుకొండ, దొనకొండ, మార్కాపురం రోడ్, కంభం, గిద్దలూరు, దిగువమెట్ట, నంద్యాల, బేతంచెర్ల, డోన్ స్టేషన్లలో వాణిజ్యపరమైన హాల్టులను కేటాయించారు. ఈ కొత్త రైలుతో కోస్తా జిల్లాల నుంచి పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కర్నూలు జిల్లాలకు ప్రత్యక్ష రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది. విద్య, ఉద్యోగం, వ్యాపారం, వైద్య అవసరాల కోసం ఈ ప్రాంతాల మధ్య తరచూ ప్రయాణించే వేలాది మందికి ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రైలు నంబర్, ఛార్జీల వివరాలను రైల్వే శాఖ త్వరలో అధికారికంగా ప్రకటించనుంది.

## అమెరికాతో అంతిమ యుద్ధానికి సిద్ధం : ఇరాన్

తగ్గించేలా చర్చలతో పరిష్కారాలు ఉండాలి. అలాంటప్పుడు మేం హార్మూజ్‌ను తెరిచేందుకు సుముఖంగానే ఉంటాం" అని అరాగ్చీ పేర్కొన్నారు.

**కింగ్‌ఫిష్ స్వాధీనం వార్తలు అవాస్తవం: యూఎస్ఏ**

అమెరికాకు చెందిన కింగ్‌ఫిష్‌డ్రోన్ గూఢచర్యానికి పాల్పడుతోందని, దానిని తాము స్వాధీనం చేసుకున్నామని ఇరాన్ ప్రకటించింది. అయితే ఈ ప్రకటనను అమెరికా తోసిపుచ్చింది. తమ డ్రోన్లు సురక్షితంగానే ఉన్నాయని వెల్లడించింది. రీమస్ 600.. స్వయంప్రతిపత్తిగల అండర్‌వాటర్ వెహికల్. యూఎస్ నౌకాదళం దీనిని కింగ్‌ఫిష్ అని కూడా పిలుస్తుంటుంది.

## భారత కోస్ట్‌గార్డ్ సాహసం

ఐసీజీఎస్ విశ్వాస్థ్ అనే నౌకను ఘటనా స్థలానికి పంపించింది. కోస్ట్‌గార్డ్‌కు చెందిన ప్రత్యేక బృందం.. క్లిష్టమైన పరిస్థితుల్లోనే ఆ నౌకలోకి ప్రవేశించింది. అధునాతన పరికరాలను ఉపయోగించి.. నీటిని తోడేయడంతోపాటు లీకేజీని అరికట్టింది. ఇతర నష్టనివారణ చర్యలూ తీసుకుంది. దీంతో ఆ నౌక మునిగిపోయే ప్రమాదం నుంచి బయటపడింది. ముందుజాగ్రత్త చర్యగా మరో రెండు నౌకలను, గగనతల నిఘా కోసం భువనేశ్వర్ నుంచి డోర్నియర్ విమానాన్ని కూడా ఐసీజీ రంగంలోకి దించింది. అనంతరం పారాదీప్ పోర్ట్ అథారిటీకి చెందిన డాల్ఫిన్ అనే టగ్ బోట్.. ఆ నౌకను పారాదీప్ తీరానికి తీసుకొచ్చింది. ప్రస్తుతం ఇంజిన్‌కు మరమ్మతులు జరుగుతున్నాయి. తొలుత ఘటనాస్థలంలో స్వల్ప పామాయిల్ పొర కనిపించినప్పటికీ.. సోమవారం నాటికి పూర్తిగా తొలగిపోయినట్లు గుర్తించామని ఐజీసీ అధికారులు తెలిపారు.

## ఇప్పుడు గుజరాత్ వర్సెస్ దేశం

అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏమాత్రం సహకరించడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) టెండర్లకు కేంద్రం ఉద్దేశపూర్వకంగానే అనుమతులు నిలిపివేసిందని మండిపడ్డారు. దేశం నిధులను గుజరాత్‌కు మాత్రమే తరలిస్తున్నారని, అందుకే ఇది గుజరాత్ వర్సెస్ దేశం అనే పోరాటంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో కేంద్ర ప్రభుత్వం పెద్ద కుట్రకు పాల్పడుతోందని రేవంత్ ఆరోపించారు. ఈ ప్రక్రియ ద్వారా పేదలు, ప్రతిపక్ష మద్దతుదారుల ఓట్లను తొలగిస్తున్నారని, ఇప్పటికే దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించారని, భవిష్యత్తులో మరిన్ని ఓట్లు తొలగించే ప్రణాళికతో ఉన్నారని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్ గో బ్యాక్' ఉద్యమం రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్‌ను కేంద్రం తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని దుయ్యబట్టారు.

**రెండుసార్లు కాంగ్రెస్ అభ్యర్థులపై గెలిచా**

తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న రేవంత్ రెడ్డి, ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై రెండుసార్లు గెలిచానని, అయితే నాటి ప్రభుత్వంతో పోరాడేందుకు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీలో చేరానని తెలిపారు. 2014 తర్వాత తెలంగాణలో పోరాటం ప్రధానంగా కేసీఆర్‌కు, తనకు మధ్యనే జరిగిందని, తాను అసెంబ్లీలో కంటే జైలులోనే ఎక్కువ సమయం గడపాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. 2017లో రాహుల్ గాంధీని కలిసిన తర్వాత కాంగ్రెస్‌లో చేరానని, ఆయనే తన నాయకుడని నిర్ణయించుకున్నానని చెప్పారు. రాహుల్ గాంధీకి వ్యక్తిగత ఎజెండా లేదని, ఆయన దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తారని కొనియాడారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్‌దే ఏకపక్ష ఆధిపత్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## చిన్నారులకు బంగారు ఉంగరాలు తొడిగిన విజయ్ మామ

చుట్టారు. మదురైలోని రాజాజీ ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సీఎమ్ విజయ్ స్వయంగా పాల్గొని, నవజాత శిశువులను ఎత్తుకుని వారి చిన్ని వేళ్లకు బంగారు ఉంగరాలను తొడిగి మురిసిపోయారు. మాతృత్వానికి గౌరవ సూచికంగా, అలాగే సర్కారు దవాఖానాల్లో వైద్య సేవలను మరింత ప్రోత్సహించడమే ధ్యేయంగా తమిళంలో 'తాయిమామన్ తంగ మోదిరం తిట్టం' (మేనమామ ఇచ్చే బంగారు ఉంగరం పథకం) పేరిట దీనిని అమల్లోకి తెచ్చారు. ఈ ప్రజాకర్షక పథకం కోసం తమిళనాడు ప్రభుత్వం రూ. 755.83 కోట్లు కేటాయించగా, జూన్ 22 నుంచి జన్మించిన ప్రతి ఒక్క చిన్నారికీ ఇది వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఈ పథకం కింద పంపిణీ చేసేందుకు ఇప్పటికే సుమారు 1.28 లక్షల బంగారు ఉంగరాలను ప్రభుత్వం సిద్ధం చేయడం విశేషం. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం మైకులు పట్టుకుని ఆకర్షణీయమైన ఉచిత పథకాల ప్రకటనలు గుప్పించడం ప్రతీ నాయకుడికీ అలవాటే, కానీ గెలిచాక ఇచ్చిన హామీలను పక్కనబెట్టకుండా ఇంత వేగంగా అమల్లోకి తేవడం నిజంగా మెచ్చుకోదగ్గ విషయం. ప్రభుత్వ ఆసుపత్రులంటేనే వెనకడుగు వేసే పేద, మధ్యతరగతి ప్రజల్లో ధైర్యాన్ని నింపడానికి, సర్కారు వైద్యంపై నమ్మకం పెంచడానికి ఇది గొప్ప మైలురాయిగా మారుతుంది. బడ్జెట్ భారాలు, రాజకీయ విమర్శలను లెక్కచేయకుండా 'మేనమామ' హోదాలో చిన్నారులకు ఈ పసిడి కానుకను అందించడం ద్వారా విజయ్ ప్రజాదరణ పొందిన నాయకుడిగా తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్నారు. మాట ఇచ్చి తప్పే నాయకులున్న ఈ రోజుల్లో, చెప్పిన మాటను నిలబెట్టుకుని అమలు చేసి చూపించిన సీఎమ్ విజయ్ పాలనా తీరు మిగతా రాజకీయ నాయకులకు ఒక స్పష్టమైన గుణపాఠం.

## 44 వేల హెక్టార్లలో పంట నష్టం

వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖల ప్రాథమిక నివేదికల ప్రకారం రాష్ట్రంలో మొత్తం 44,029 హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 1,734 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నట్టు అధికారులు తెలిపారు. వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనాల ప్రకారం, 190 మండలాల్లోని 1,229 గ్రామాల్లో సుమారు 71,796 మంది రైతులు పంట నష్టాన్ని ఎదుర్కొన్నారు. ఇప్పటివరకు 19 మండలాల్లో 45 గ్రామాలకు చెందిన 726 మంది రైతుల నష్టాన్ని అంచనా వేశారు. ఇక ఉద్యాన శాఖ అంచనాల ప్రకారం, 14 జిల్లాల్లోని 89 మండలాల్లో 5,777 మంది రైతులకు చెందిన 1,734 హెక్టార్ల పంటకు నష్టం వాటిల్లింది. ఇందులో 445 హెక్టార్ల మేర నష్టాన్ని అంచనా వేయగా, మిగిలిన ప్రాంతంలో లెక్కింపు కొనసాగుతోందని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో నష్టపోయిన ప్రతి రైతు వివరాలను పక్కాగా నమోదు చేయాలని ఆదేశించారు. నష్ట అంచనాల్లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, సమగ్రంగా వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని స్పష్టం చేశారు.

**రోడ్ల పునరుద్ధరణకు రూ.1498 కోట్లు: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

మరోవైపు, వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు, భవనాల శాఖకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రాష్ట్రంలో 2,405 కిలోమీటర్ల రోడ్లు దెబ్బతిన్నాయని, వీటి పునరుద్ధరణకు సుమారు రూ.1,498.30 కోట్లు అవసరమవుతాయని వెల్లడించారు. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలో 412 కిలోమీటర్ల రోడ్లు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 36 చోట్ల రోడ్లు కొట్టుకుపోగా, 9 చోట్ల గండ్లు పడ్డాయని తెలిపారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఈ ప్రాంతాల్లో వెంటనే తాత్కాలిక మరమ్మతులు పూర్తి చేశామన్నారు. దెబ్బతిన్న రోడ్ల తాత్కాలిక పునరుద్ధరణకు రూ.162.09 కోట్లు, శాశ్వత మరమ్మతులకు రూ.1,336.83 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారని మంత్రి వివరించారు. త్వరలోనే దెబ్బతిన్న రోడ్లను పునరుద్ధరించి, రవాణా వ్యవస్థను సాధారణ స్థితికి తీసుకొస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## మరింత ప్రభుత్వ భరోసా

నినాదంతో అవగాహన కల్పిస్తోంది. గుండె జబ్బుల సంకేతాలను గుర్తించడం, గుండెను కాపాడుకోవడం, గుండె ఆరోగ్యంపై చర్యలు తీసుకోవాలని కోరడం ఈ ప్రచారంలోని ప్రధాన సందేశాలు. ప్రపంచవ్యాప్తంగా ఏటా సుమారు 2 కోట్ల మంది (20 మిలియన్లు) గుండె జబ్బులతో మరణిస్తున్నారు. భారత్‌లో ప్రతి నాలుగు మరణాల్లో ఒకదానికంటే ఎక్కువ మరణాలకు గుండె జబ్బులే కారణమవుతున్నాయి. ఛాతినొప్పిని గ్యాస్‌గా భావించడం, ఆయాసాన్ని వయసు ప్రభావంగా తీసుకోవడం, చెమటలు, నీరసాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రమాద సంకేతాలు గుర్తించకుండా పోతున్నాయి. కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో ఇప్పటికే ఉన్న క్యాథ్‌ల్యాబ్ ను ఆధునీకికరించారు.

**మూడు చోట్ల కొత్త క్యాథ్‌ల్యాబ్‌లు**

తిరుపతి, నెల్లూరు, శ్రీకాకుళం ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో కొత్త క్యాథ్‌ల్యాబ్‌ల ఏర్పాటుకు టెండర్ ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. వీటి కోసం రూ.18 కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో 8 క్యాథ్‌ల్యాబ్‌లు పనిచేస్తున్నాయని తెలిపారు. వీటిలో 5 ప్రభుత్వ ఆధ్వర్యంలో, 3 ప్రభుత్వ--ప్రైవేటు భాగస్వామ్య విధానంలో పనిచేస్తున్నాయని మంత్రి వివరించారు.

**హార్ట్-లంగ్ మెషిన్లకు రూ.10 కోట్లు**

తిరుపతి, కడప, అనంతపురం, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రులకు మరో 4 హార్ట్--లంగ్ మెషిన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ఇందుకోసం రూ.10 కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. ఇప్పటికే కర్నూలు, గుంటూరు, విజయవాడలో హార్ట్-లంగ్ మెషిన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విశాఖ కేజీహెచ్‌లో సామాజిక బాధ్యత నిధులతో హార్ట్-లంగ్ మెషిన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు.

**రూ.6 కోట్లతో 2డీ ఎకో, ఇతర పరికరాలు**

కర్నూలు, గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక 2డీ ఎకో మెషిన్ల కోసం రూ.2 కోట్లు ఖర్చు చేయనున్నామని మంత్రి తెలిపారు. గుండె వైద్యానికి అవసరమైన ఐసీయూ మానిటర్లు, డీఫిబ్రిలేటర్లు, శస్త్రచికిత్సకు అవసరమైన ఇతర పరికరాల కోసం మరో రూ.4 కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. మొత్తంగా రాష్ట్రంలోని ముఖ్య ప్రభుత్వ ఆసుపత్రుల్లో గుండె వైద్య పరికరాలు, మౌలిక వసతులను పెంచేందుకు రూ.34 కోట్ల ప్రణాళిక అమలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు.

**అనంతపురంలో త్వరలో ఓపెన్ హార్ట్ శస్త్రచికిత్సలు**

రాయలసీమ ప్రజలు గుండె శస్త్రచికిత్సల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అనంతపురంలో త్వరలో ఓపెన్ హార్ట్ శస్త్రచికిత్సలు ప్రారంభించనున్నామని మంత్రి తెలిపారు. ఇందుకు అవసరమైన హార్ట్-లంగ్ మెషిన్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. కాకినాడలో ఓ కార్పొరేట్ సంస్థ ద్వారా 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో హార్ట్ సెంటర్ ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు.

**రెండేళ్లలో 4.48 లక్షల మందికి గుండె వైద్యం**

రాష్ట్రంలోని 10 హార్ట్ సెంటర్ల ద్వారా 2024-25, 2025-26 ఆర్థిక సంవత్సరాల్లో 4,48,863 మంది ఓపీ సేవలు పొందారని మంత్రి తెలిపారు. 27,024 మంది ఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందారని చెప్పారు. ఈ రెండేళ్లలో 4,724 యాంజియోప్లాస్టీలు, 14,320 యాంజియోగ్రామ్‌లు, 359 బైపాస్ శస్త్రచికిత్సలు, 111 గుండె కవాటాల మార్పిడి, ఇతర శస్త్రచికిత్సలు జరిగాయని మంత్రి వివరించారు.

**గుంటూరు, విశాఖ, కర్నూలులో విస్తృత సేవలు**

2025-26లో గుంటూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 53,505 మంది ఓపీకి రాగా, 2,324 మంది ఆసుపత్రిలో చేరారు. 1,538 యాంజియోగ్రామ్‌లు, 78 బైపాస్ శస్త్రచికిత్సలు జరిగాయని మంత్రి తెలిపారు. విశాఖ కేజీహెచ్‌లో 43,783 మంది ఓపీకి రాగా, 2,622 మంది ఆసుపత్రిలో చేరారు. 1,416 యాంజియోగ్రామ్‌లు, 55 బైపాస్ శస్త్రచికిత్సలు జరిగాయని చెప్పారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 26,189 మంది ఓపీకి రాగా, 2,697 మంది ఆసుపత్రిలో చేరారు. 1,021 యాంజియోగ్రామ్‌లు, 63 బైపాస్ శస్త్రచికిత్సలు జరిగాయని మంత్రి వివరించారు.

**14,500 మందికిపైగా గుండె వైద్య సేవలు**

2025-26లో రాష్ట్రంలోని క్యాథ్‌ల్యాబ్‌లలో 10,288 మందికి గుండె వైద్య సేవలు అందించామని మంత్రి తెలిపారు. వీటిలో 3,624 సేవలు ప్రభుత్వ క్యాథ్‌ల్యాబ్‌లలో, 6,664 సేవలు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య క్యాథ్‌ల్యాబ్‌లలో అందించామని చెప్పారు. 2026 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు మరో 4,217 మందికి గుండె వైద్య సేవలు అందించామని తెలిపారు. దీంతో 2025 ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో 14,500 మందికిపైగా యాంజియోగ్రామ్‌లు, ఇతర గుండె వైద్య సేవలు పొందారని మంత్రి వివరించారు.

**ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రూ.1,767.79 కోట్ల విలువైన ఉచిత వైద్యం**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో గుండె వైద్య సేవలను పెంచడంతో పాటు ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా కూడా పేదలకు ఉచితంగా గుండె వైద్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు. కార్డియాలజీ, కార్డియోవాస్కులర్ విభాగాల్లో మొత్తం 340 రకాల చికిత్సలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలోని అనుబంధ ఆసుపత్రులతో పాటు హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలోని అనుబంధ ఆసుపత్రుల్లోనూ గుండె వైద్యం ఉచితంగా అందుతోందని వివరించారు. 2024 నుంచి ఇప్పటివరకు రూ.1,767.79 కోట్ల విలువైన గుండె వైద్య సేవలను ప్రజలకు ఉచితంగా అందించినట్లు మంత్రి తెలిపారు. 2026--27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.323 కోట్ల విలువైన గుండె వైద్య సేవలు అందించినట్లు మంత్రి శ్రీ సత్య కుమార్ చెప్పారు.

**50-59 ఏళ్ల వారిలో ఎక్కువ**

2025 సెప్టెంబరు నుంచి 2026 ఆగస్టు వరకు 1,41,934 మందికి గుండె వైద్యం కోసం ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ఆమోదం తెలిపిందని మంత్రి తెలిపారు. వారిలో 40-49 ఏళ్ల వారు 18.49 శాతం, 50-59 ఏళ్ల వారు 29.58 శాతం, 60-69 ఏళ్ల వారు 25.18 శాతం ఉన్నారని వివరించారు. అత్యధికంగా 50-59 ఏళ్ల వయసు వారే ఉన్నారని మంత్రి తెలిపారు.

**గుండెపోటు తొలి గంటలో చికిత్స.. 4,891 మందికి నిలిచిన ప్రాణాలు**

గుండెపోటు వచ్చినప్పుడు తొలి గంట చాలా కీలకమని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. 2024 జూన్ నుంచి 2026 సెప్టెంబరు 25 వరకు 5,111 మందికి స్టెమీ కార్యక్రమం ద్వారా ఉచితంగా సుమారు రూ.40 వేల (ఒక్కొక్కరికి) విలువైన టెనెక్ట్‌ప్లస్ ఇంజెక్షన్ అందించినట్లు మంత్రి తెలిపారు. వీరిలో 95.69 శాతం మంది ప్రాణాలు దక్కించుకున్నారని మంత్రి శ్రీ సత్య కుమార్ వివరించారు.

## రాష్ట్రానికి శ్రీరామరక్ష

కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. సూపర్ ఎల్‌నినో వంటి విపత్కర పరిస్థితుల్లోనూ చీమకుర్తి వంటి మారుమూల ప్రాంతానికి తాగునీటిని అందించడం గొప్ప విషయమని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీటి నిర్వహణలో చూపుతున్న సమర్థత, ముందుచూపును జాతీయ మీడియా గుర్తించి ఆయనను 'వాటర్‌మ్యాన్'గా అభివర్ణించడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి ముందుచూపుతో రాష్ట్రంలోని రిజర్వాయర్లలో కనీస నీటి నిల్వలను కాపాడుతూ తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చీమకుర్తి ప్రాంత ఇరిగేషన్ పనులకు సంబంధించి స్థానిక ప్రజాప్రతినిధులు అందించిన విజ్ఞాపనలను స్వీకరించిన మంత్రి, వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం మరో 15-20 ఏళ్లు కొనసాగాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. అధికారాన్ని తరచూ మార్చుకుంటూ పోతే రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. 2019లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే పోలవరం సహా అనేక సాగునీటి ప్రాజెక్టులు 2021 నాటికే పూర్తయ్యేవని మంత్రి నిమ్మల అన్నారు. అయితే 'ఒక్క ఛాన్స్' అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ పాలనలో జరిగిన విధ్వంసం వల్ల రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. ఇరిగేషన్ శాఖకు సుమారు రూ.18 వేల కోట్ల అప్పు వారసత్వంగా ఇచ్చారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర పరిస్థితులతో పాటు ఇరిగేషన్ రంగాన్ని కూడా గాడిలో పెట్టారని మంత్రి తెలిపారు.

**రెండేళ్లలో సాగునీటి రంగంలో కీలక పురోగతి**

రాయలసీమకు జీవనాడిగా ఉన్న హంద్రీ--నీవా ప్రాజెక్టుకు రూ.3,850 కోట్లు ఖర్చు చేసి, 728 కిలోమీటర్ల మేర కృష్ణా జలాలను తరలించామని మంత్రి తెలిపారు. రూ.2,200 కోట్లు ఖర్చు చేసి మూడు దశాబ్దాల వెలిగొండ ప్రాజెక్టు కలను సాకారం చేశామని అన్నారు. వెలిగొండ ద్వారా కృష్ణా జలాలు నల్లమలసాగర్‌కు చేరి ఈ ప్రాంత ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. రూ.1,800 కోట్లు ఖర్చు చేసి పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా సెప్టెంబర్ 2న ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదేనని అన్నారు. రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ఎప్పుడు పూర్తిచేస్తామో చెప్పలేమని గత పాలకులు చేతులెత్తేశారని మంత్రి విమర్శించారు. అదే పోలవరం ప్రాజెక్టును వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలకు ముందే ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారని తెలిపారు.

**ఓ అండ్ ఎం పనులకు భారీగా నిధులు**

సాగునీటి వ్యవస్థల నిర్వహణ, మరమ్మతులకు అత్యవసరంగా చేపట్టాల్సిన ఓ అండ్ ఎం పనులపై గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం రూ.200 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని మంత్రి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే ఓ అండ్ ఎం పనులకు రూ.1,320 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం నిర్వహణ పనులను సక్రమంగా చేపట్టి ఉంటే కారుమంచి మేజర్ కెనాల్‌కు ఇంతటి నష్టం జరిగేది కాదన్నారు. గత పాలనలో జరిగిన మైనింగ్ పేలుళ్ల కారణంగా కారుమంచి మేజర్ కెనాల్ గట్టు తీవ్రంగా దెబ్బతిందని మంత్రి తెలిపారు. దీంతో సుమారు 16 వేల ఎకరాలకు సాగునీరు అందకుండా పోయిందని, అలాగే 8 మంచినీటి చెరువులకు నీరు చేరక తాగునీటి ఇబ్బందులు ఏర్పడ్డాయని వివరించారు. అయినప్పటికీ గత పాలకులు ప్రజల కష్టాలను పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (ఐవీఖీ) నుంచి రూ.2.65 కోట్లు వెచ్చించి కారుమంచి మేజర్ కెనాల్‌ను పునరుద్ధరణకు చర్యలు చేపట్టామని తెలిపారు.

**శేషయ్యకు మంత్రి అభినందనలు**

కారుమంచి మేజర్ కెనాల్ నిర్మాణం, పటిష్టతకు సంబంధించిన సాంకేతిక అవరోధాలను తొలగించడంలో చీమకుర్తికి చెందిన, ప్రస్తుతం దుబాయ్‌లో నివసిస్తున్న శేషయ్య అందించిన సహకారాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు అభినందించారు. కారుమంచి మేజర్ కెనాల్ కోసం రూ.25 లక్షల విరాళం అందించిన శేషయ్యకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన 'పి-4' కార్యక్రమానికి స్పందించి శేషయ్య ఈ మంచి కార్యక్రమంలో భాగస్వామి కావడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే లు దామచర్ల జనార్దన్, బి. ఎన్. విజయ్ కుమార్, ప్రకాశం జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు, దర్శి టీడీపీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి, ప్రవాసాంధ్రుడు నల్లారి శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## విశాఖకు మెట్రో వైభవం.. కేంద్రం గ్రీన్ సిగ్నల్

విశాఖ ఏపీలో అతి పెద్ద నగరం. ఇపుడు ఆ నగరం మెడలో మణి హారంగా ఒక అద్భుతమైన ప్రాజెక్ట్ రాబోతోంది. దశాబ్దాల విశాఖ వాసుల కలలు నిజం అవుతున్నాయి. విశాఖ నానాటికీ ఎదుగుతున్న నగరం. ఈ రోజున పాతిక లక్షల దాకా జనాభా ఉంది. రేపటి రోజున అది రెట్టింపు కానుంది. ఇప్పటికే ట్రాఫిక్ పద్మవ్యూహంలో చిక్కుకున్న నగరానికి భారీ ఉపశమనంగా మెట్రో రైలు ప్రాజెక్ట్ రాబోతోంది. కేంద్ర ప్రభుత్వం విశాఖ మెట్రో రైలు కూత పెట్టేందుకు పచ్చ జెండా ఊపేసింది. దీంతో అతి పెద్ద ముందడుగు పడింది అని అంటున్నారు.

**మూడు కారిడార్లుగా :** ఇదిలా ఉంటే విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో విశాఖ మెట్రో ప్రాజెక్టుకు అతి ముఖ్యమైన ఘట్టం పూర్తి అయింది అని భావిస్తున్నారు. మూడు కారిడార్లుగా చేపట్టబోయే ఈ ప్రాజెక్ట్ కోసం మొత్తం అంచనా వ్యయంగా సుమారు రూ. 11 వేల 488 కోట్ల రూపాయల బడ్జెట్ తో ఖర్చు చేయనున్నారు. ఇక మొత్తం దూరం చూస్తే 46.22 కిలోమీటర్లు ఉండబోతోంది. అలాగే మొత్తం 43 మెట్రో స్టేషన్లు ఉండబోతున్నాయి. ఇక మెట్రో కారిడార్లు మూడు ఉంటాయని చెబుతున్నారు.

**నగరాన్ని కలుపుతూ :** విశాఖ మహా నగరాన్ని కలుపుతూ మెట్రో రైలు ప్రాజెక్ట్ డిజైన్ చేశారు. అలా మూడు కారిడార్లతో నిర్మాణం జరగబోతోంది. ఇందులో మొదటి లైన్ చూస్తే కూర్మన్నపాలెం నుండి కొమ్మాది జంక్షన్ వరకు ఉండబోతోంది. దాని దూరం 34.4 కిలోమీటర్లుగా నిర్ణయించారు. ఇక స్టేషన్లు 29 గా ఉంటాయి.రెండవ లైన్ గురుద్వారా నుండి పాత పోస్టాఫీసు వరకు ఉంటుంది. దాని దూరం 5.07 కిలో మీటర్లు, ఈ కారిడార్ లో స్టేషన్లు ఆరు దాకా ఉంటాయి. మూడవ లైన్ తాడిచెట్లపాలెం నుండి చినవాల్తేరు వరకు ఉంటుంది. దాని దూరం 6.75 కిలో మీటర్లు గా ఉంది. స్టేషన్లు ఏడు ఇక్కడ వస్తాయి.

**భోగాపురం దాకా :** ఇదిలా ఉంటే ప్రస్తుతం కేంద్రం ఆమోదించిన ఈ మెట్రో రైలు ప్రాజెక్టు చూస్తే రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ఆధారంగా కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాంతో ఈ డీపీఆర్ లో కొమ్మాది దాకానే ఉండబోతోంది. భవిష్యత్తులో దీనిని మరింతాగ పొడిగించి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం దాకా మెట్రో రైలు నడిచే అవకాశం ఉంది. ఏది ఏమైనా ఈ మెట్రో రైలు ప్రాజెక్ట్ కనుక పట్టాలు ఎక్కితే లక్షలాది మంది ప్రజలకు ప్రయాణం సుఖవంతంగా వేగవంతంగా అతి తక్కువ ఖర్చుతో సాగుతుంది. అంతే కాదు ఏ మూల నున్న వారు అయినా నగరంతో నేరుగా అనుసంధానం అవుతారు. తమ ఉపాధి అవకాశాలను మరింతంగా పెంచుకుంటారు. నగర ప్రగతికి కూడా ఇది ఉపయోగపడుతుందని అంచనా వేస్తున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్




## విద్యార్థులతో వెళ్తున్న ట్రావెల్స్ బస్సు బోల్తా



**మానవపాడు, విశ్వం వాయిస్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. మానవపాడు మండలం బోరవెల్లి వద్ద ఓ ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. సోమవారం తెల్లవారుజామున వేగంగా వెళ్తున్న బస్సు అదుపుతప్పింది. ప్రమాద సమయంలో బస్సులో 37 మంది విద్యార్థులు ఉన్నారు. ఎవరికీ ఏ ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వీరంతా తమిళనాడులో సేలంలోని హోలీక్రాస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు. యాత్ర కోసం రాగా ఈ ఘటన జరిగింది. అనంతరం విద్యార్థులను ఆర్టీసీ బస్సులో కర్నూలు వైపు తరలించారు.

## చిట్టీల పేరుతో మోసం.. రూ. 10 కోట్లతో పరారైన ప్రభుత్వ టీచర్

**సూర్యాపేట జిల్లాలో ఘటన – కుటుంబంలో కలిసి పరారు కావడంతో వెలుగులోకి**

**12 గ్రామాల ప్రజలు, బంధువుల నుంచి భారీగా డబ్బు సేకరణ**

**పక్కా ప్లాన్‌తో భూములు అమ్మి, హైదరాబాద్‌లో డ్రామా ఆడి పరారీ**

**సూర్యాపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** చిట్టీల పేరుతో ప్రజల నుంచి రూ.10 కోట్లకు పైగా వసూలు చేసిన ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు కుటుంబం కలిసి పరారైన ఘటన సూర్యాపేట జిల్లాలో కలకలం రేపింది. బాధితులు శనివారం జిల్లా ఎస్పీ నరసింహను కలిసి ఫిర్యాదు చేయడంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. చివ్వెంల మండలం ఏనేగండి తండాకు చెందిన ఓ వ్యక్తి, ఆత్మకూర్ (ఎస్) మండలం శెట్టిగూడెం పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్నాడు. సూర్యాపేటలోని విద్యానగర్‌లో అద్దె ఇంట్లో నివసిస్తూ, ఆరేళ్లుగా చిట్టీల వ్యాపారం నిర్వహిస్తున్నాడు. తన సొంత తండాతో పాటు చుట్టుపక్కల 12 గ్రామాల ప్రజలు, బంధువులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల వద్ద నమ్మకంగా ఉంటూ డబ్బులు కట్టించుకున్నాడు. ఒక్కొక్కరి నుంచి రూ.లక్ష నుంచి రూ.1.30 కోట్ల వరకు వసూలు చేశాడు. కొందరికి ప్రామిసరీ నోట్లు రాసి ఇవ్వగా, మరికొందరికి నెలవారీగా అధిక లాభాలు ఇస్తానని నమ్మించాడు. ఇలా రూ.10 కోట్లకు పైగా సమీకరించాడు. అయితే, ఏడాదిగా డబ్బులు తిరిగి చెల్లించాలని బాధితులు ఒత్తిడి చేస్తుండటంతో వాయిదాలు వేస్తూ వస్తున్నాడు. ఈ క్రమంలోనే, పరారయ్యేందుకు పక్కా ప్రణాళిక రచించాడు. తనకున్న 4 ఎకరాల భూమిలో ఎక్కువ భాగాన్ని ఇతరుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించి, తన పేరిట కేవలం 13 గుంటలు మాత్రమే ఉంచుకున్నాడు. సుమారు పది రోజుల క్రితం, హైదరాబాద్‌లో ఓ ముఖ్యమైన వ్యక్తిని కలవాలని చెప్పి ఇద్దరు గ్రామస్థులను తనతో తీసుకెళ్లాడు. అక్కడ ఓ హోటల్‌లో కూర్చుని తాను అప్పుల్లో కూరుకుపోయానని చెప్పి, ఇప్పుడే వస్తానని చెప్పి వెళ్లిపోయాడు. ఆ తర్వాత తిరిగి రాకపోవడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు, సూర్యాపేట, తండాలోని అతడి ఇళ్లకు వెళ్లి చూడగా తాళాలు వేసి ఉన్నాయి. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు ఆ డబ్బును ఏం చేశాడనే కోణంలో విచారణ జరుపుతున్నారు.

## రంగారెడ్డిలో 13 కిలోల జింక మాంసం పట్టివేత



**రంగారెడ్డి, విశ్వం వాయిస్ న్యూస్ :** జింక మాంసం అక్రమంగా తరలిస్తున్నారన్న అనుమానంతో ఎస్‌వోటీ పోలీసులు చేపట్టిన తనిఖీల్లో భారీగా మాంసం పట్టుబడింది. రాయికల్ టోల్‌ప్లాజా వద్ద రెండు వాహనాలను పోలీసులు అడ్డుకుని తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో సుమారు 13 కిలోల జింక మాంసంతో పాటు వేటకు ఉపయోగించినట్లు అనుమానిస్తున్న ఎయిర్‌గన్ లభించింది. దీంతో వాహనాల్లో ఉన్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని కొత్తూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసులు జింక మాంసం, ఎయిర్‌గన్‌తో పాటు రెండు వాహనాలను సీజ్ చేశారు. జింకను ఎక్కడ వేటాడారు? మాంసాన్ని ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారు? అనే కోణాల్లో పోలీసులు, అటవీశాఖ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, అదుపులో ఉన్న వారిని రిమాండ్‌కు తరలించే ప్రక్రియ కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

## ‘దిశ’ ఘటన జరిగిన ప్రదేశంలో దారుణం

**లైంగిక దాడికి క్యాబ్ డ్రైవర్ యత్నం**

**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** నగర శివారులో దారుణం చోటుచేసుకుంది. శంషాబాద్ పరిధిలో ‘దిశ’ ఘటన జరిగిన ప్రదేశంలో ఓ మహిళపై క్యాబ్ డ్రైవర్ లైంగికదాడికి యత్నించాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నల్గొండ జిల్లా దేవరకొండలోని శివాజీనగర్‌కు చెందిన మహిళ క్యాబ్‌లో శంషాబాద్ బయల్దేరింది. తుండుపల్లి వద్ద ‘దిశ’ ఘటన జరిగిన ప్రదేశంలోని టోల్‌ప్లాజా వద్ద డ్రైవర్ ఉన్నట్టుండి రూట్ మార్చాడు. కొత్వాల్‌గూడ సమీపంలో నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి మహిళపై లైంగికదాడికి యత్నించాడు. బాధితురాలు భయాందోళనకు గురై క్యాబ్ దిగి కేకలు వేసింది. దీంతో ఆమె వద్ద ఉన్న రూ.60వేల నగదుతో ఉన్న బ్యాగును లాక్కొని డ్రైవర్ అక్కడినుంచి పరారయ్యాడు. ఈ ఘటనపై శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి పరారీలో ఉన్న క్యాబ్ డ్రైవర్ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు. 2019, నవంబర్ 27న జరిగిన ‘దిశ’ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఆరోజు రాత్రి తుండుపల్లి వద్ద నలుగురు యువకులు ‘దిశ’పై అత్యాచారం చేసి చంపేశారు.



# విశ్వవాయిస్
అవినీతిపై - అక్షర సమరం...
VISWAMVOICE TELUGU DAILY

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్లు






మంగళవారం, 29 సెప్టెంబర్, 2026

4

www.viswamvoice.com

సత్యం • సమగ్రం • సమాజ బాధ్యత www.viswamvoice.com


# పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## అమలాపురం జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

**అమలాపురం, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** డా. బీఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం సోమవారం అమలాపురం కలెక్టరేట్‌లోని గోదావరి భవన్‌లో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నైడియ దేవి, డీఆర్వో వి. సుబ్బారావు, ఎస్డీసీ డి.అచ్చుత కుమారి, డీఆర్డీఏ పీడీ డి. రాంబాబు, డ్వామా పీడీ జీఎస్. రామ్ గోపాల్, సమగ్ర శిక్ష ఏపీడీ మమ్మి తదితర అధికారులు ప్రజల నుంచి అర్జీలు, దరఖాస్తులు స్వీకరించారు. భూ రికార్డులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, రీ-సర్వే, భూ ఆక్రమణలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, పారిశుధ్యం, మురుగు కాలువల్లో పూడికతీత, ఇంటి స్థలాలు, గృహాలు, పింఛన్లు, సదరం సర్టిఫికెట్లు, రోడ్ల మంజూరు తదితర అంశాలపై మొత్తం 251 అర్జీలు అందాయి. ఆయా అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందే ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పారదర్శకంగా పరిష్కరించాలని సూచించారు. వివిధ శాఖలకు సంబంధించిన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందేలా సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు తమ ఫిర్యాదులను 1100 టోల్‌ఫ్రీ నంబర్‌తో పాటు 'మీకోసం' ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చన్నారు. అర్జీల పరిష్కార పురోగతిని కూడా ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను డివిజన్, మండల స్థాయిల్లోని



కార్యాలయాలతో పాటు స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో అధికారులకు సమర్పించవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవలను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### పిల్లలలో ఎదుగుదల హరించే

# నులిపురుగుల నివారణ తప్పనిసరి

**ఆరు నెలలకు ఒకసారి ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ**
**విద్యార్థులు తప్పనిసరిగా వ్యక్తిగత శుభ్రతను పాటించాలి**
**చిన్నారులకు పలు సూచనలు చేసిన డాక్టర్ అనిరుధ్**



**రాయవరం, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** చిన్నారులలో ఎదుగుదలకు అవరోధంగా నిలిచే నులిపురుగుల నివారణకు అందరూ సహకరించాలని రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అనిరుద్ పేర్కొన్నారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలోనూ ఆరోగ్య కార్యకర్తలు, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో 1 నుండి 19 ఏళ్ల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను సోమవారం ఉచితంగా పంపిణీ చేసారు. స్థానిక రాజరాజేశ్వరి కాలనీ లోగల మండల ప్రత్యేక ప్రాథమిక పాఠశాల(మెయిన్)లో ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ ఆధ్వర్యంలో డాక్టర్ అనిరుధ్ చిన్నారులకు ఆల్బెండ్జోల్ మాత్రలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనిరుధ్ మాట్లాడుతూ పిల్లలలో ఎదుగుదలను నులిపురుగులు హరించివేస్తాయని, దాని కోసమే ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు ఉచితంగా అందిస్తుందని ఈ కార్యక్రమానికి అందరు సహకరించాలని కోరారు. నులి పురుగుల నివారణకు జాగ్రత్త వహించాలని, విద్యార్థులు తప్పనిసరిగా ప్రతిరోజు ఆహారానికి ముందు, మల విసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవడం, గోళ్లను క్రమం తప్పకుండా కత్తిరించుకోవడం, బయట చెప్పులు ధరించడం వంటివి పాటించాలని వివరించారు. ఆల్బెండజోల్ మాత్రలు రక్తహీనత, అలసట, కడుపు నొప్పి, పోషకాహార లోపం వంటి సమస్యలను నివారించడంలో సహకరిస్తాయని వివరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగిరెడ్డి, వెంకటరమణ, చిన్నారులు పాల్గొన్నారు.

### కాకినాడ అర్బన్ పరిధిలో 43,48, 49వ వార్డులను

# పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్





**కాకినాడ, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల కురిసిన వర్షాల వల్ల ముంపు లోనే ఉండి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్న వార్డులలో వెంటనే నీటిని తొలగించి రాకపోకలకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ కార్పొరేషన్ కమిషనర్ ను ఆదేశించారు.సోమవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ ఇటీవల కురిసిన వర్షాల వల్ల రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాకినాడ అర్బన్ పరిధిలో 43, 48, 49 వ వార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కాకినాడ అర్బన్ పరిధిలో 49వ వార్డు మధురానగర్, అశోక్ నగర్ లలో రాకపోకల కు అంతరాయం కలిగిస్తూ రోడ్డుపైన నిల్వ ఉన్న నీటిని తొలగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను ఆదేశించారు.దీనితో పాటు 48వ వార్డు జన చైతన్య నగర్ వద్ద గాడేరు కాలువ పూర్తి స్థాయి లో ప్రవహించేందుకు అడ్డం కిగా ఉన్న గుర్రపు డెక్క ను పూర్తి తొలగించా లన్నారు. 43వ వార్డు ట్రెజరీ కాలనీ కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అలాగే తుఫాన్ కారణంగా ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రం లో ఉన్న బాధితులకు అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసు కున్నారు. వారికి అందిస్తున్న భోజన సౌకర్యం,వసతి బాగున్నదని కలెక్టర్ కి తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా బాధితులకు భోజనం ను వడ్డించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వల్పంగా ముంపుకు గురైన ప్రాంతాలలో ఉన్న నివాసాల లోని వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వర్షాల వల్ల వ్యాధుల నుండి ప్రజలను కాపాడేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. నీటి ప్రవాహం సజావుగా వెళ్లేందుకు అడ్డంకిగా ఉండి ఆక్రమించి ఇండ్ల నిర్మాణం చేసిన వారికి నోటీసులు ఇవ్వాలని సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట కమిషనర్ సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం, జాషువా జయంతి వేడుకలు




**రామచంద్రపురం, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిస్టరీ మరియు తెలుగు విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం, జాషువా జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో పర్యాటక రంగం ప్రముఖ స్థానంలో ఉందని తెలిపారు. వివిధ ప్రాంతాలను పర్యవేక్షించడం ద్వారా విద్యార్థులలో మానసిక వికాసంతో పాటు విజ్ఞానం పెరుగుతుందని వివరించారు. అలాగే జాషువా దళిత జాతి ఉద్ధరణకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని, విశ్వనరుడిగా అభివర్ణించారు. హిస్టరీ విభాగాధిపతి డాక్టర్ బొత్స నాగరాజు మాట్లాడుతూ టూరిజంను విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని, పర్యాటక రంగంపై ఆధారపడిన ఇతర సంస్థల వివరాలను విద్యార్థులకు తెలియజేశారు. డాక్టర్ ఎన్.వి. రమణ మాట్లాడుతూ, చదువుతో పాటు విజ్ఞాన యాత్రలు చేయడం వల్ల మేధో విజ్ఞానం, సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎన్.సుజాత, లావణ్య జాషువా సాహిత్య రచనలను, జీవిత విశేషాలను విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడంతో పాటు జాషువా పద్యాలను ఆలపించారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేశారు.

### మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్

# తొలి సీజన్ విజేతగా రాయలసీమ జెన్ స్టార్స్

**ఫైనల్లో గోదావరి గోల్డెన్ ఈగిల్స్‌పై 6 వికెట్ల తేడాతో గెలుపు - విజేత, రన్నరప్ జట్లను అభినందించిన మంత్రి నారా లోకేశ్**
**మహిళా క్రికెట్ ప్రతిభను వెలికితీయడంలో టోర్నీ విజయవంతమైందన్న లోకేశ్**
**టోర్నీని దిగ్విజయం చేసిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌కు ప్రశంసలు**

**అమరావతి, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా నిర్వహించిన మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూఏపీఎల్) తొలి సీజన్ విజేతగా రాయలసీమ జెన్ స్టార్స్ జట్టు నిలిచింది. మంగళగిరిలో నిన్న రాత్రి ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో గోదావరి గోల్డెన్ ఈగిల్స్‌పై 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఈ చారిత్రాత్మక విజయం పట్ల రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ టోర్నమెంట్ విజయంపై మంత్రి లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. డబ్ల్యూఏపీఎల్ ఛాంపియన్‌గా నిలిచిన రాయలసీమ జెన్ స్టార్స్ జట్టుకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదే సమయంలో, ఫైనల్లో చివరి వరకు




పోరాడిన రన్నరప్ గోదావరి గోల్డెన్ ఈగిల్స్ జట్టు ప్రదర్శించిన స్ఫూర్తిని కూడా ఆయన కొనియాడారు. "తొలి మహిళల ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ఛాంపియన్‌గా నిలిచిన రాయలసీమ జెన్ స్టార్స్‌కు అభినందనలు. రన్నరప్‌గా నిలిచిన గోదావరి గోల్డెన్ ఈగిల్స్ కూడా అద్భుతమైన పోరాటపటిమను కనబరిచింది" అని లోకేశ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఉన్న మహిళా క్రికెటర్లలోని ప్రతిభను వెలికితీసి, వారికి ప్రోత్సాహం అందించేందుకు డబ్ల్యూఏపీఎల్ ఒక అద్భుతమైన వేదికను సృష్టించిందని మంత్రి ప్రశంసించారు. ఈ టోర్నమెంట్‌ను ఇంత విజయవంతంగా నిర్వహించిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) బృందాన్ని, నిర్వాహకులను ఆయన అభినందించారు. రాష్ట్రంలో క్రీడలకు, క్రీడాకారులకు తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.






# చిన్నారి ప్రాణాలను కాపాడేందుకు ముందుకొచ్చిన మంత్రి సుభాష్

## నాలుగు నెలల గుండెపోటు బాధితురాలికి భరోసా.. - ఆపరేషన్ ఖర్చులు భరిస్తామని హామీ



**రామచంద్రపురం, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** పుట్టిన నాలుగు నెలలకే తీవ్రమైన గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్న చిన్నారికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పెద్దదిక్కుగా నిలిచారు. పేదరికంతో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్న తల్లిదండ్రులకు భరోసా కల్పిస్తూ.. ఆ చిన్నారి వైద్యానికి అవసరమైన పూర్తి సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సి)తో పాటు ఆపరేషన్‌కు అవసరమైన ఖర్చులు భరిస్తానని భరోసా కల్పించారు. రామచంద్రపురం నియోజకవర్గం ద్రాక్షారామం శివారు చింతగుంట చెరువుకు చెందిన మేడిశెట్టి జీవన్ కుమార్, చంద్రిక దంపతుల నాలుగు నెలల చిన్నారి రియాన్సీ గ్రేస్ పుట్టుకతోనే గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. చిన్నారి తరచూ ఆయాసపడుతూ తీవ్ర ఇబ్బందులు పడుతుండటంతో తల్లిదండ్రులు పలు ఆసుపత్రుల్లో చూపించారు. వైద్య పరీక్షల్లో చిన్నారి గుండెలో రంధ్రం ఉన్నట్లు గుర్తించిన విజయవాడ ఆంధ్ర ఆసుపత్రి వైద్యులు వెంటనే ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలని సూచించారు. అయితే ఆపరేషన్‌కు అయ్యే ఖర్చును భరించే స్థోమత లేక ఆ నిరుపేద తల్లిదండ్రులు దిక్కుతోచని స్థితిలో మంత్రిని ఆశ్రయించారు. వారి పరిస్థితిని అర్థం చేసుకున్న మంత్రి వెంటనే స్పందించి, చిన్నారిని విజయవాడలోని ఆంధ్ర ఆసుపత్రికి స్వయంగా తీసుకెళ్లి వైద్యులతో మాట్లాడారు. రెండు మూడు రోజుల్లోనే ఆపరేషన్ జరిగేలా ఏర్పాట్లు చేయాలని కోరారు. చిన్నారి వైద్యానికి అవసరమైన ఖర్చును తానే భరిస్తానని వైద్యులకు, తల్లిదండ్రులకు హామీ ఇచ్చి ధైర్యం చెప్పారు. తమ చిన్నారి ప్రాణాల కోసం ఆందోళన చెందుతున్న సమయంలో మంత్రి స్వయంగా ఆసుపత్రికి వచ్చి వైద్యులతో మాట్లాడటం, తమకు అండగా నిలవడం పట్ల తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. పదవికి పరిమితం కాకుండా ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న మంత్రి పనితీరును పలువురు ప్రశంసిస్తున్నారు. చిన్నారి రియాన్సీ గ్రేస్‌కు శస్త్రచికిత్స విజయవంతమై, సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# వెల్ల హైస్కూల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



**రామచంద్రపురం, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** వెల్ల గ్రామ హైస్కూలులో నేషనల్ డి వార్మింగ్ డే (జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం) సందర్భంగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ మరియు రామచంద్రపురం సబ్ డివిజనల్ అధికారి డాక్టర్ బి.వి.వి. సత్యనారాయణ, వెల్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారులు డాక్టర్ వి. స్వాతి భవాని, డాక్టర్ వి.వి. లక్ష్మీ ప్రసన్న స్వయంగా పిల్లలకు మాత్రలు మింగించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.వి.వి. సత్యనారాయణ మాట్లాడుతూ, నులిపురుగుల వలన పిల్లలలో రక్తహీనత, ఆకలి మందగించడం, కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయని తెలిపారు. వీటి నివారణ కోసం అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో 1 నుండి 19 సంవత్సరాల వయసుగల పిల్లలందరికీ ఈ మాత్రలు వేస్తున్నట్లు చెప్పారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలో మొత్తం 31,402 మంది పిల్లలకు గాను 30,466 మందికి ఆల్బెండజోల్ మాత్రలు అందించినట్లు వెల్లడించారు. డివిజనల్ సూపర్వైజర్ జి.కమల్ శేషు వివరాలు తెలుపుతూ, ద్రాక్షారామ, వెల్ల పీహెచ్‌సీ పరిధిలో 98 శాతం (8,291 మంది), రామచంద్రపురం అర్బన్ పరిధిలో 97 శాతం (12,899 మంది), గంగవరం మండలం దంగేరు, కుందూరు, పామర్రు, పేకేరు పీహెచ్‌సీ పరిధిలో 95.8 శాతం (9,276 మంది) పిల్లలకు మాత్రలు వేశామని తెలిపారు. మిగిలిపోయిన పిల్లలందరికీ అక్టోబర్ 5వ తేదీన మాప్-అప్ రౌండ్ ద్వారా ఈ మాత్రలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె. మురళీకృష్ణ, సూపర్వైజర్లు జి. రత్నం, వై. వైకుంఠ రావు, డి. రాజేశ్వరి, సీహెచ్‌వోలు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యలకు సత్వర న్యాయమే ప్రాధాన్యత

## జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



**అమలాపురం, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, వాటికి సత్వర పరిష్కారం చూపే లక్ష్యంతో సోమవారం అమలాపురంలోని జిల్లా పోలీస్ కార్యాలయం (డీపీఓ)లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) మహేంద్ర మత్తేతో కలిసి బాధితుల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులతో ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను ఓపికగా విన్నారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 35 ఫిర్యాదులు నమోదయ్యాయి. వీటిలో ప్రధానంగా భూ వివాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి తగాదాలు, సివిల్ సంబంధిత సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి. అందిన ఫిర్యాదులను సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించి, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉండాలని, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, జాప్యం లేకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) మహేంద్ర మత్తే, డీపీఓ సిబ్బంది, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అమూల్యకు ఘన సన్మానం



**అమలాపురం రూరల్, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** అంగన్వాడీ ఉత్సవాల్లో భాగంగా అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి అంబేద్కర్ నగర్‌లోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ టీచర్ పరమట అమూల్య కు గ్రామస్థుల ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రం ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలను గుర్తించి గ్రామస్థులు అమూల్యను అభినందించారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం అందించడం, వారి ఆరోగ్యం, విద్యాభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పౌష్టికాహారంపై అవగాహన కల్పించడంలో అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సేవలను గ్రామస్థులు కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామస్థుల ఆధ్వర్యంలో అమూల్యను శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా అభినందించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు, చిన్నారులకు అందుతున్న సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని గ్రామస్థులు పేర్కొన్నారు. చిన్నారులలో పోషకాహార లోపాన్ని నివారించడం, ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించడం, బాలల ప్రాథమిక విద్యకు పునాది వేయడంలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. అంగన్వాడీ ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం గ్రామస్థుల్లో ఉత్సాహాన్ని నింపింది. అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించడం ద్వారా మరింత అంకితభావంతో పనిచేసేందుకు ప్రోత్సాహం లభిస్తుందని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు పార్వతి, మణికుమారి, అంగన్వాడీ సిబ్బంది నాగదేవి, గర్భిణులు, బాలింతలు, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.30 లక్షలతో ఆధునీకరించిన ఫిష్ మార్కెట్ ప్రారంభం

## మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పురపాలక సంఘం 26వ వార్డు పరిధిలో మెప్మా నిధులు రూ.30 లక్షల వ్యయంతో ఆధునీకరించిన ఫిష్ మార్కెట్‌ను అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అత్యంత ఆప్తులైన మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఫిష్ మార్కెట్‌ను రూ.30 లక్షలతో ఆధునీకరించి, మత్స్యకార మహిళలకు అవసరమైన సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి మత్స్యకారులపై ప్రత్యేక అభిమానం ఉందని, వారి ఆర్థికాభివృద్ధి, వ్యాపార పురోగతికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. అమలాపురం నియోజకవర్గంలో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి ఆధునీకరించిన ఫిష్ మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకురావడంపై స్థానిక మత్స్యకార మహిళలు హర్షం వ్యక్తం చేశారు. తమకు ఆధునిక సౌకర్యాలతో కూడిన మార్కెట్‌ను కల్పించిన ఎమ్మెల్యే ఆనందరావుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ ప్రతినిధులు, పట్టణ కూటమి నాయకులు, మున్సిపల్ అధికారులు, మత్స్యకార మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### అంగన్వాడీ టీచర్లను సత్కరించిన

# బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు



**రావులపాలెం, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** రావులపాలెం, అంగన్వాడీ కార్యకర్తలను సత్కరించిన కూటమి నాయకులు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీజీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో ఎంపీపీ పాఠశాల సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం నాడు కొత్తపేట ప్రాజెక్టు సీడిపిఓ గజలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమంలో ఎన్డియే కూటమి నాయకులు పాల్గొని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు.ప్రధాన మంత్రి మోడీ పుట్టినరోజు సందర్భంగా అంగన్వాడీ టీచర్లను బీజేపీ టీడీపీ జనసేన నాయకులు కలిసి దుస్వాలను కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ప్రధాని మోడీ 25సంవత్సరాల సేవా ప్రస్థానం 76వ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా అక్టోబర్ 17వరుకు సేవా సంకల్ప్ అభియాన్ జరుగుతున్నాయని ఆశీర్వాద దీపం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కో కన్వీనర్ గంధ్రోతు వీరగోవిందరావు అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల భవిష్యత్తుకు బలమైన పునాది అంగన్వాడీ కేంద్రాలే మన సమాజానికి తొలి విద్యా వేదికలన్నారు ప్రధాని మోడీ నాయకత్వంలో కేంద్రంలోను రాష్టంలోను ఎన్డీయే ప్రభుత్వం అందిస్తున్న మహోత్తరమైన పాలనే అందుకు నిదర్శనమన్నారు ప్రధాని నరేంద్ర మోడీ.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కలయికతో కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సంక్షేమానికి అభివృద్ధికి బాటలు వేసారన్నారు చిన్నారుల్లో విద్య, ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రతపై అవగాహన పెంపొందిస్తూ, వారి సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు చేస్తున్న సేవలు ఎంతో విలువైనవి అన్నారు. అంగన్వాడీ ఉత్సవ్ సందర్భంగా చిన్నారుల ఆనందం, ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్న అంగన్వాడీ సిబ్బందికి వారి అందిస్తున్న సేవలను కూటమి నాయకులు కొనియాడుతూ హృదయ పూర్వక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జహంగీర్ సుల్తానా బేగం, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు యర్రంశెట్టి రాంమోహన్ రావు (రాము ),బీజేపీ నాయకులు పెన్మత్స నరసింహారాజు.మాజీ ఎంపీటీసి గంధ్రోతు రాజు,టీడీపీ నాయకులు యర్రంశెట్టి నాగేశ్వరరావు(బుజ్జి), జనసేన యువ నాయకులు గంధ్రోతు గౌతమ్,టీడీపీ నాయకులు సజ్జా వీరరాఘవులు. మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వైభవానికి విజయవాడ ఉత్సవ్ ప్రతీక

## దసరా వేళ నగరాన్ని దేశంలోనే ప్రముఖ ఉత్సవ వేదికగా తీర్చిదిద్దుతాం - అక్టోబర్ 11 నుంచి 20 వరకు విజయవాడ ఉత్సవ్-2.0 ప్రారంభం

## కళలు, పర్యాటకంతో స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతం - రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్




**విజయవాడ, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడ ఉత్సవ్ లాంటి ఉత్సవాల వల్ల నగరానికి సరికొత్త ఉత్సాహాన్ని తీసుకురావడంతో పాటు ప్రజలకు ఆహ్లాదాన్ని పంచుతాయని, ఆటో డ్రైవర్లు, చిరువ్యాపారులు తదితర అనేక వర్గాలకు ఉపాధి కల్పిస్తూ స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ల మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. నగరంలోని డా. బి.ఆర్. అంబేద్కర్ కళా వేదికలో సోమవారం నిర్వహించిన విజయవాడ ఉత్సవాల కర్టెన్ రైజర్ కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ హాజరై మాట్లాడుతూ... విజయవాడ నగరానికి ఉన్న చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పే లక్ష్యంతో నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్-2.అని అన్నారు. విజయవాడ ఉత్సవాల నిర్వహణకు చొరవ తీసుకున్న ఎంపీ కేశినేని చిన్ని, 'సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ' నిర్వాహకులు, గత ఏడాది చాలా ఉత్సవాలను నిర్వహించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కళలు, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఇలాంటి ఉత్సవాలను నిర్వహిస్తోందన్నారు. అంతరించిపోతున్న తోలుబొమ్మలాట, డప్పు, తప్పెటగుళ్లు వంటి జానపద కళారూపాలు, పౌరాణిక పద్య నాటకాలను పరిరక్షించడంతో పాటు కళాకారుల ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. కళలు యువతలో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... విజయవాడకు ఘనమైన చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాశస్త్యం ఉందన్నారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా కనకదుర్గమ్మ ఆశీస్సులతో పది రోజుల పాటు ప్రజలంతా సోదరభావంతో ఉత్సవాలను జరుపుకోవాలనే సదుద్దేశంతో ఎంపీ కేశినేని చిన్ని ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి చెందితే స్థానిక ఆర్థిక వ్యవస్థతో పాటు జిల్లా స్థూల ఉత్పత్తి కూడా పెరుగుతుందని తెలిపారు. ప్రజలు సంతోషంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్న మంత్రి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రభుత్వం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.



### తుఫాన్ ప్రభావిత కుటుంబాలకు

# ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం మంజూరు

## ఉచిత రేషన్ పంపిణీకి ప్రభుత్వం ఉత్తర్వులు : జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్



**కాకినాడ, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** తుఫాన్ ప్రభావంతో జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపు బారిన పడిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణ సహాయం మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశపు హాల్ నందు జిల్లా కలెక్టర్,జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తో కలసి ముంపు ప్రభావిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం అందజేత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రెవెన్యూ శాఖ,ఇతర సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుపాను, ముంపు బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం తో పాటు ఉచిత రేషన్ పంపిణీకి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. పునరావాస కేంద్రాల్లోని ప్రతి కుటుంబానికి కనిష్ఠంగా రూ.1,000 నుండి గరిష్ఠంగా రూ.3,000 వరకు ఆర్థిక సహాయం అందజేయాలని తెలిపారు.మత్స్యకార కుటుంబాలకు ఉచితంగా 50 కిలోల బియ్యం పంపిణీ చేస్తారని కలెక్టర్ చెప్పారు.బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యంతో పాటు 6 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలనన్నారు. పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న ముంపునకు గురైన కుటుంబాలకు వారి సభ్యుల సంఖ్య ఆధారంగా కనిష్ఠంగా రూ.1,000 నుండి గరిష్ఠంగా రూ.3,000 వరకు నగదు సహాయాన్ని వారు ఇళ్లకు తిరిగి వెళ్లే సమయంలో అందజేయాలని తెలిపారు.

**ఉచిత రేషన్ మరియు నిత్యావసరాలు**

బాధితులకు ఊరట కలిగించేలా ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేయనున్నారు. దీనితో పాటు కిలో చొప్పున కందిపప్పు, పామోలిన్ ఆయిల్, ఉల్లిపాయలు, బంగాళదుంపలు పంచదార వంటి 6 రకాల అత్యవసర సరుకులను ఉచితంగా అందించాలని ప్రతి మత్స్యకార కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో కాకినాడ గ్రామీణం, గొల్లప్రోలు, తొండంగి మండలాల్లో ఒక్కొక్కటి చొప్పున పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసి సుమారు 1,500 కుటుంబాలకు ఆశ్రయం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ నెల 23, 24 తేదీల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా పలు ప్రాం తాల్లో ముంపు నీరు చేరిందని తెలిపారు. అధికారుల సమన్వయంతో రానున్న రెండు రోజుల్లో ముంపు నీరు పూర్తిగా తగ్గేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ముంపు నీరు సముద్రం లోకి సాఫీగా వెళ్లే విధంగా అవసరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ముంపు నీరు తగ్గిన వెంటనే ఆయా ప్రాంతాల్లో విస్తృత పారిశుధ్య కార్య క్రమాలు చేపట్టి వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు ముంపు నీరు చేరి నిల్వ ఉన్న ప్రాంతాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమీప పీహెచ్‌సీల ద్వా రా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచిం చారు. నీటి ద్వారా సంక్రమించే వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలను పకడ్బం దీగా చేపట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కీలకంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన తాత్కాలిక పరిహారం, నిత్యావసర సరుకుల పంపిణీ ప్రక్రియను రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో చేపట్టి, సకాలంలో సహాయం అందేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నిత్యావసర సరుకుల పంపిణీ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా పోలీసు అధికారులు శాంతిభద్రతలను పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సంబంధిత శాఖల అధికారులు పర స్పర సమన్వయంతో పనిచేసి ముంపు ప్రభావిత ప్రజలకు అవసరమైన సహాయాన్ని త్వరితగ తిన అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో డాక్టర్ డి.తిప్పే నాయక్, డీడీవో పి.వాసుదేవరావు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ. శ్రీనివాసరావు, జడ్పీ సీఈవో వి.వి.ఎస్. లక్ష్మణరావు, సీపీఓ పి. త్రినాథ్, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ రూరల్‌లో జలదిగ్బంధంలో కాలనీలు

## తాగునీరు ఇవ్వలేని దుస్థితిలో అధికార యంత్రాంగం
## ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ




**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** భారీ వర్షాలకు తిమ్మాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని అవంతినగర్, మారుతినగర్ కాలనీలు పూర్తిగా నీట మునిగి చెరువులను తలపిస్తున్నాయి. ఐదు రోజులుగా మోకాళ్ళ లోతు వరద నీటిలోనే ప్రజలు కాలం వెళ్లదీస్తున్నా, కనీసం గుక్కెడు మంచినీళ్లు అందించే నాథుడే కరువయ్యారని స్థానిక మాజీ సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వరద ముంపు ప్రాంతంలో పరిస్థితిని వివరిస్తూ ఆయన ప్రభుత్వ ఉదాసీనత, అధికారుల నిర్లక్ష్యంపై విరుచుకుపడ్డారు. ఈ వర్షాల వల్ల ముంపుకు గురైన లోతట్టు ప్రాంతాల వారికి కనీసం మంచినీరు సదుపాయం కూడా లేదు. ఐదు రోజులుగా మహిళలు, చిన్నపిల్లలు ఇళ్లకే పరిమితమై నరకయాతన అనుభవిస్తున్నారు. బయటకు వచ్చే దారిలేక, లోపలికి వాహనాలు వెళ్లే వీల్లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం తాగునీటి బాటిల్ లేదా పిల్లలకు పాల ప్యాకెట్ కూడా పంపిణీ చేయకపోవడం అధికార యంత్రాంగం చేతగానితనానికి నిదర్శనం.?ఫోటోషూట్లకు మాత్రమే పరిమితం అధికారులు కేవలం బ్రిడ్జి వరకు వచ్చి ఫోటోలు తీసుకొని వెళ్లిపోతున్నారే తప్ప, లోపలికి వచ్చి బాధితుల గోడు వినే తీరిక వారికి లేకుండా పోయింది. క్షేత్రస్థాయిలో బాధితులకు అందుతున్న సాయం శూన్యం.వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని యుద్ధప్రాతిపదికన పేటకాల్వ డ్రైన్‌లో పూడికతీత పనులు చేపట్టాలని, బాధితులకు అవసరమైన నిత్యావసరాలు, తాగునీరు, పాలు అందించాలని, ముంపు బాధితులకు ప్రభుత్వం తక్షణ పరిహారం ప్రకటించాలని బెజవాడ సత్యనారాయణ అధికారు లను, ప్రభుత్వాన్ని కోరారు.

### ప్రజా ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత

# ఇచ్చి సమస్యలు పరిష్కరించండి : కలెక్టర్






**కాకినాడ, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నకు అధికారులు అధిక ప్రాధాన్యత ఇచ్చి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లోని వివేకానంద హాలులో జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమములో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్,జిల్లా సంయుక్త కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ఓ డాక్టర్ తిప్పే నాయక్ ...లతో పాటు జడ్పీ సి ఈ ఓ లక్ష్మణ్ రావు, సి పి ఓ త్రినాథ్,బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస రావు,జిల్లా స్వర్ణ గ్రామ,వార్డు అధికారి జె.వేణు గోపాల్, తదితరులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అర్జీల స్వీకరణ కు ముందుగా జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో గతంలో పీజీఆర్ఎస్ ద్వారా అందిన అర్జీలకు తీసుకున్న చర్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో అందిన అర్జీలు బియాండ్ ఎస్‌ఎల్ఏలోకి వెళ్లరాదని ఆదేశించారు. సమస్యలను గడువు లోపల పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారానికి అధికారులు శ్రద్ధతో పనిచేయాలనన్నారు.శాఖల వారీగా అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీ దారులకు సంతృప్తి స్థాయిలో పరిష్కారం చూపాలని ఆర్ఓఆర్ కేసులు, రెవెన్యూ సమస్యల పై క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపట్టాలని అధికారులనుఆదేశించారు.జిల్లా అధికారులు, మండల, మున్సిపల్ స్థాయి అధికారులు అర్జీలను వారి పరిధిలో లేనప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడి అర్జీలను పంపవలసి ఉంటుందని అప్పుడే సమస్యకు సంతృప్తి స్థాయిలో పరిష్కారం ఉంటుందని,ఈ విషయం లో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం చూపుతూ ఎండార్స్ మెంట్ ఇచ్చే విషయం లో అధికారులు పూర్తి స్థాయి లో పరిశీలించిఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ల పర్య వేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు ప్రాంతాల్లో అండగా నిలుస్తాం

### జనసేన నాయకుడు మాదారపు తాతాజీ



**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** వర్షాలు, వరదల వల్ల ఇబ్బందులు పడుతున్న బాధితులకు అన్ని విధాలా అండగా ఉంటామని తిమ్మాపురం జనసేన పార్టీ నాయకుడు మాదారపు తాతాజీ భరోసా ఇచ్చారు. ముంపునకు గురైన ప్రాంతాలను స్థానిక నాయకులతో కలిసి ఆయన పరిశీలించి, మీడియాతో మాట్లాడారు.?వరద నీరు చేరి ఇళ్ల నుంచి బయటకు రాలేని ప్రజల కోసం తక్షణమే తాగునీరు, భోజన సదుపాయాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ?నీటి ముంపు వల్ల నిత్యావసరాలు కొనుగోలు చేసుకోలేని ప్రతి కుటుంబానికి ట్రాక్టర్లు, ఇతర మార్గాల ద్వారా 20 కేజీల బియ్యం, కేజీ నూనె, కేజీ కందిపప్పు, పంచదార, ఉల్లిపాయలు తదితర నిత్యావసర సరుకులను నేరుగా ఇంటికే పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

**శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు**

గత పాతికేళ్లుగా డ్రైనేజీ, కాల్వల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం వల్లే ప్రతి వర్షాకాలంలో ఈ ప్రాంతం తీవ్ర ముంపునకు గురవుతోందని అన్నారు.?గత ప్రభుత్వాలు దీనిని పట్టించుకోలేదని, ప్రస్తుతం ఎమ్మెల్యే పంతం నానాజీ ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు.?ముంపు సమస్య శాశ్వత పరిష్కారం, కాల్వల పూడికతీత, అభివృద్ధి పనుల కోసం దాదాపు రూ 40 కోట్ల నిధుల ప్రతిపాదనలతో ప్రణాళిక సిద్ధం చేసినట్లు వెల్లడించారు. గుర్రపుడెక్క తొలగింపు సహా ఏడాది కాలంలో కాల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. గ్రామంలో ఇప్పటికే దాదాపు రూ 12 కోట్ల వ్యయంతో రహదారులు, డ్రైనేజీల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అవంతి నగర్, మారుతీ నగర్, హౌసింగ్ కాలనీ, సాయిబాబా గుడి రోడ్డు నుంచి తిమ్మాపురం వరకు, అలాగే లింక్ రోడ్లను యుద్ధప్రాతిపదికన అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. మిగిలి ఉన్న మరో 2.60 కోట్ల నిధులతో హౌసింగ్ కాలనీ అంతర్గత రహదారులు, ఇతర మౌలిక వసతుల పనులను త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను స్వయంగా చూసి, ఎమ్మెల్యే సహకారంతో దశలవారీగా సమస్యలన్నింటినీ పరిష్కరించి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆయన స్పష్టం చేశారు.

### దసరా, దీపావళి సందర్భంగా ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్

# హ్యాండ్ క్రాఫ్ట్ షాపింగ్ ఫెస్టివల్ ప్రారంభోత్సవం



**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ నాగమల్లి తోట జంక్షన్లో దసరా మరియు దీపావళి సందర్భంగాప్రతి ఏటా ఏర్పాటు చేస్తున్న ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండ్ క్రాఫ్ట్ షాపింగ్ ఫెస్టివల్ కు ముఖ్య అతిథిగా హాజరైన జనసేన నాయకులు కాకినాడ జిల్లా డిసిసి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు ) చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ మన దేశ సంస్కృతి సంప్రదాయాలకు చేనేత మరియు హస్తకళలు జీవనాడూలని, మన చేనేత కార్మికులను హస్త కళాకారులకు ఆర్థికంగా చేయూత ఇవ్వడం మనందరి బాధ్యతని, కాకినాడ ప్రజలందరు కళాకారులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ ఎగ్జిబిషన్ నిర్వాహకులు అయిన సయ్యద్ కైజర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 28 నుండి నవంబర్ 1 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 గంటల నుండి రాత్రి పది గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని కాకినాడ ప్రజలందరూ మమ్మల్ని ఆశీర్వదిస్తారని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుని నియోజకవర్గ రహదారులకు మహర్దశ

### అభివృద్ధి ప్రధాయిని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య



**కోటనందూరు, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** అధికార పలుకుబడితో తుని నియోజకర్గం పరిధిలోని ప్రధాన రహదారులకు మహర్ధశ పట్టనుంది.జాతీయ రహదారితో గ్రామీణ రహదారుల అనుసంధానంలో ఎమ్మెల్యే యనమల దివ్య మరో ముందడుగు వేసారు.ఎన్నో ఏళ్ళ నాటి గ్రామీణుల కలను సాకారం చేసేందుకు అలుపెరగని కృషి చేస్తున్న యనమల దివ్య నాలుగు ప్రధాన రహదారుల పునర్నిర్మాణ ప్రక్రియలో రెండు మూడు రోజుల్లో పునాది రాళ్ళు వేసేందుకు అధికార యంత్రాంగం సన్నాహాలు చేస్తుంది.తొండంగి మండల పరిధిలోకి వచ్చే ఎర్రకోనేరు నుంచి వేమవరం రోడ్డుకు 6.42 కోట్లు, కోస్టల్ రోడ్డు జంక్షన్ నుంచి (వయాశృంగవృక్షంపేట) మీదుగా శృంగవృక్షం రోడ్డుకు 2కోట్లు, తుని మండల పరిధిలోని ఎస్ అన్నవరం నుంచి చామవరం రోడ్డుకు 1.65 కోట్లు,వి.అగ్రహారం నుంచి సీతయ్యపేట రోడ్డుకు 41లక్షల కేటాయించామని ఇందుకు సంబందించిన టెండర్ ప్రక్రియ పూర్తి అయి సంబందిత శాఖల నుంచి వర్క్ ఆర్డర్లు వచ్చాయని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య తుని మండల పర్యటనలో మీడియాకు వెల్లడించారు. రెండు మూడు రోజుల్లో ఈనాలుగు రోడ్ల పనులు ప్రారంభిస్తామని ఆమె తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ ఇస్తున్న నాసా ప్రతినిధులు



**కోటనందూరు, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా,తుని మండలం, తేటగుంట గ్రామంలో ఉన్న రైతులకు నాసా సంస్థ ఆధ్వర్యంలో ఈరోజు సేంద్రీయ వ్యవసాయంలో నూతన వ్యవసాయ పద్ధతులను వివరించి ఘన, ద్రవ జీవమృతాలు ఖర్చు లేకుండా తయారుచేసుకోవడం ద్వారా పెట్టుబడి తగ్గుతుందని, పంట దిగుబడి పెరిగి గిట్టుబాటు ధర వస్తుందని చెప్పి కషాయాలను రైతులకు ప్రత్యక్షంగా తయారుచేసి ఎలా ఉపయోగించుకోవాలో స్థానిక ఉద్యాన శాఖ సిబ్బంది హిమబిందు వివరించారు. నాసా ప్రోగ్రాం మేనేజర్ తాటిపాక శ్రీను కొమ్మల కత్తిరింపు, పాలీలు తీసుకోవాలని రైతులకు సూచించారు. నాసా సిబ్బంది పద్మ అంతర పంటల ప్రాముఖ్యతను గురించి చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పిట్ల లోవరాజు, వెంకటరమణ, సీతాలక్ష్మీ, దానియేలు పాల్గొన్నారు.

# రైతుల సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రాలు

## బీటీ రోడ్డు నిర్మాణం, పశువుల ఆసుపత్రిని గ్రామానికి తరలించాలని విజ్ఞప్తి
## వినతి పత్రాలు సమర్పించిన కిసాన్ మోర్చా ప్రతినిధులు







**రాయవరం, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా, రాయవరం మండలంలో గల పసలపూడి గ్రామంలోని రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తుల నుండి సేకరించిన సంతకాలతో కూడిన రెండు వినతిపత్రాలను సమర్పించినట్లు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చింతా తమ్మిరెడ్డి తెలిపారు. ప్రధానంగా గ్రామంలోని బండిరేవు గట్టు సమీపంలోని కర్రీ రామయ్య పుంత వంతెన నుంచి కృష్ణమ్మ చెరువు వరకు సుమారు కిలోమీటరు మేర బీటీ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నందున కొత్త రోడ్డు నిర్మించాలని కోరారు. సుమారు 25 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ రోడ్డు గత పదేళ్లుగా అధ్వానంగా మారడం తో రోజు సుమారు వంద మందికి పైగా రైతులు ఈ రహదారి లో వ్యవసాయ పనుల కోసం రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారి కనీసం నడిచేందుకు కూడా వీలుకాని పరిస్థితి నెలకొంటోందని, పాడి రైతులకు పశుగ్రాసం కోసం నడిచి వెళ్లేందుకు సైతం వీలుకాని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఈ సమస్యపై గతంలో పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం ఇచ్చినప్పటికీ పరిష్కారం కాలేదని తెలిపారు. అదేవిధంగా పసలపూడిలోని పశువుల ఆసుపత్రిని తిరిగి గ్రామానికి అందుబాటులో ఉండే ప్రాంతానికి తరలించాలని మరో వినతిపత్రంలో కోరారు. సుమారు 40 ఏళ్లుగా గ్రామ మెయిన్‌రోడ్డులో పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న పశువుల ఆసుపత్రి భవనాన్ని మూడు సంవత్సరాల క్రితం ఆయుష్మాన్ వైద్య మందిరం నిర్మాణం కోసం తొలగించారని, అనంతరం ఆసుపత్రిని గ్రామానికి దూరంగా, శ్మశాన వాటిక దాటిన తర్వాత ఉన్న శ్రీ చింతా నర్సిరెడ్డి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం గిడ్డంగిలో ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. దూరం, మౌలిక సదుపాయాల కొరత కారణంగా పశువులకు వైద్యం చేయించేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం గిడ్డంగిని ఖాళీ చేయాలని సొసైటీ నిర్వాహకులు కోరుతున్న నేపథ్యంలో, గ్రామంలోని కోరి నాగయ్య వీధిలో వాటర్ ట్యాంక్ సమీపంలోని 3-5 సెంట్ల ఖాళీ స్థలంలో నూతన పశువుల ఆసుపత్రి నిర్మించాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు వివరించారు. రైతుల సమస్యలపై జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

# 'కుమ్మరి చెరువు' ఆక్రమణలపై పోరాటానికి పిలుపు

## అక్రమ నిర్మాణాలతో జలమయమైన గ్రామం



**సీతానగరం, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రంలోని శతాబ్దాల నాటి ప్రాచీన 'కుమ్మరి చెరువు' అక్రమ ఆక్రమణలకు గురి కావడంపై గ్రామస్తులు, ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్య క్తం చేస్తున్నాయి. చెరువు శిఖం భూములను అక్రమంగా పూడ్చివేసి బహుళ అంత స్తుల భవనాలు, వ్యాపార సముదాయాలు నిర్మించడం వల్లే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఊరు జలమైందని సామాజిక వేత్త చెరుకూరి సూరిబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఆక్రమణలను తక్షణమే తొలగించే వరకు వెనక్కి తగ్గేది లేదని, కలెక్టర్ సహా స్థానిక అధికారులకు పిజిఆర్ఎస్ ద్వారా ఫిర్యా దులు పంపి పోరాట పిలు పునిచ్చారు.సీతానగరం గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామ కంఠం సర్వే నెంబర్ 81లో నివాస గృహ అవసరాలకు పోగా మిగిలిన భూమి దశాబ్దాలుగా 'కుమ్మరి చెరువు'గా కొన సాగుతోంది. వర్షా కాలంలో గ్రామంలోని నీరంతా సహ జంగా ఈ చెరువులోకి చేరి, ఊరికి ముంపు రాకుండా రక్షణ కవచంగా నిలిచేది. అయితే, కొందరు స్వార్థ పరులు, వ్యాపారులు చట్టాన్ని ఉల్లంఘించి చెరువు పరివాహక ప్రాంతాన్ని ఆక్రమించి భవనాలు నిర్మించారని మండిపడ్డారు.గత వారంలో సంభవించిన 'ఆర్నాబ్' తుఫాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు నీరు బయటకు పోయే సహజసిద్ధ కాలువలు మూసుకు పోయాయి. ఫలితంగా కుమ్మరి చె రువు పొంగిపొర్లి సీతానగ రంలోని పలు నివాస ప్రాంతాలు, ప్రధాన రహదారులు తీవ్ర నీటి ముంపునకు గురయ్యాయి. ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ చట్టం 1905, పంచాయతీ రాజ్ చట్టం 1994, వాల్టా చట్టాలతో పాటు గౌరవ సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం చెరువు స్థలాలను ఆక్రమించడం తీవ్రమైన నేరమని ఆయన గుర్తుచేశారు. సర్వే నెం. 81 లోని కుమ్మరి చెరువు సరిహద్దులను రెవెన్యూ, పంచాయతీ యంత్రాంగం ఉమ్మడిగా రీ-సర్వే చేయాలి. చెరువు భూమిలో వెలిసిన అక్రమ వాణిజ్య, నివాస భవనాలను చట్ట ప్రకారం తక్షణమే తొలగించాలి. చెరువు పూడికతీత పనులు చేపట్టి, వరద ప్రవా హ మార్గాలను పునరు ద్ధ రించాలి. అధికారులు స్పం దించి తక్షణమే ఆక్రమణలు తొలగించక పోతే ప్రజా సం ఘాలు, గ్రామస్తుల ను ఏకం చేసి పెద్ద ఎత్తున ప్రత్యక్ష ఆందోళన బాట పడతామని హెచ్చరించారు.

# వక్తృత్వ పోటీల్లో విజ్ఞాన్ విద్యార్థుల సత్తా

## విద్యతో పాటు ధైర్యంగా, నిర్భయంగా మాట్లాడే నైపుణ్యం సంపాదించుకోవాలి
## విద్యార్థినులకు పలు సూచనలు చేసిన విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్‌పర్సన్ డాక్టర్ శేషవేణి



**రాయవరం, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** సేవా సంకల్ప్ అభియాన్-వికసిత్ భారత్ 2047లో భాగంగా మండల కేంద్రమైన రాయవరంలోని శ్రీ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి వక్తృత్వ పోటీల్లో విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. జూనియర్ విభాగంలో మధుశ్రీ శరణ్య, సీనియర్ విభాగంలో డి. సురేఖ కావ్య ప్రథమ స్థానాలు సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వి. నవీన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో వక్తృత్వ పోటీలు ఎంతో దోహదపడతాయని, వారి విజయానికి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, ప్రోత్సాహం కీలకమని అన్నారు. విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్‌పర్సన్ డా. మల్లిడి శేషవేణి విజేతలను అభినందిస్తూ చదువుతో పాటు ఆలోచనలను ధైర్యంగా, స్పష్టంగా వ్యక్తీకరించే నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. మల్లిడి అమ్మిరెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందాన్ని అభినందిస్తూ వక్తృత్వ పోటీలు ఆత్మవిశ్వాసం, ఆలోచనా శక్తి, భావవ్యక్తీకరణ నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విజేతలను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# బాలగణపతి ఆలయంలో ఘనంగా అన్న వితరణ

## కంబాల 5వేలు నగదు, 150కిలోల బియ్యం అందజేత



**కోరుకొండ, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని జంబుపట్నం గ్రామంలో వెలసిన బాలగణపతి నవరాత్రి మహోత్సవాలు ఆలయకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం బాలగణపతి నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఆలయ కమిటీ, గ్రామస్తులు,భక్తుల సహాయ సహకారాల తో అన్నవితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అన్న వితరణ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు 5వేల నగదు, 150 కిలోల బియ్యాన్ని ఆలయ కమిటీసభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా కంబాలకు ఆలయ కమిటీసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీసభ్యులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీతానగరంలో ఉద్యాన పంటలను పరిశీలించిన అధికారులు



**సీతానగరం, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల ఆర్నబ్ తుఫాన్ వలన అధిక వర్షాలకు ఉద్యాన పంటలను స్థానిక ఉద్యాన అధికారి పి .రిని,ప్రధాన శాస్త్రవేత్త కె రవీంద్ర కుమార్ కొవ్వూరు పరిశోధన కేంద్రం ఉద్యాన విభాగం సీతానగరం, రఘుదేవపురం గ్రామంలో ఉద్యాన పంటలను పరిశీలించారు.ముందుగా తోటల్లోని నీరును బోదుల ద్వారా బయటకు పంపేయాలన్నారు. బొప్పాయి లాంటి పంటలకు 13-0- 45 ను 3 నుంచి 4 గ్రాములు లీటర్ నీటికి కలిపి మొక్కలకు అందించాలన్నారు. అలానే వేరుకుళ్ళు తెగులు నివారించుకోవడానికి మన్కోజేబ్ మరియు మెటలాక్సిల్ మందును 2 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే అరటి పంటను ఆశించే సిగటోక ఆకుమచ్చ తెగులు నివారణకు మొదటిగా పిప్రోనిల్ (టిల్ట్) ఒక గ్రాము లీటర్ నీటికి కలిపి మొక్క ఆకులు తడిచే విధంగా పిచికారి చేయాలి, తదుపరిగా కాపర్ ఆక్సి క్లోరైడ్ రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.కూరగాయల పంటలకు 13-0-45 ను మూడు గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేయడం వల్ల మొక్క మరలా ఆరోగ్యకరంగా పెరగడానికి వీలుంటుంది. కూరగాయల్లో వచ్చే వేరు కుళ్ళు తెగులు నివారణకు కాప్రాక్సి క్లోరైడ్ సి.ఓ.సి 3మి. గ్రాములు లీటర్ నీటికి కలిపి మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలని శాస్త్రవేత్త రైతులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతు సేవా కేంద్ర సిబ్బంది సత్య,అచ్యుత్, హెచ్ ఈ ఓ సాయి, రైతులు హాజరవ డం జరిగింది.

## శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి మహోత్సవాల్లో
# ఘనంగా అన్నదానం



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం హైటెక్ బస్టాండ్ ఏజెంట్స్ & ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ లక్ష్మీ గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సుమారు 8 వేల మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. హైటెక్ బస్టాండ్ పరిసర ప్రాంతాలు భక్తుల రాకతో సందడిగా మారాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వచ్ఛంద సేవకులు భక్తులకు అన్నప్రసాదాన్ని అందిస్తూ సేవలందించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ మురళి, సెక్రటరీ నవీన్, సతీష్ రాజా, గణేష్, వెంకటేష్, నగేష్, ప్రసాద్, సిద్దు తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీ గణపతి స్వామివారి ఆశీస్సులతో ప్రతి సంవత్సరం నవరాత్రి మహోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. భక్తుల సహకారం, అసోసియేషన్ సభ్యులు మరియు స్వచ్ఛంద సేవకుల సమన్వయంతో నవరాత్రి మహోత్సవాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

## సీతానగరం ఎంపిపి పాఠశాలలో
# జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం



**సీతానగరం, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా.వి. భవాని, డా.ఎం.శైలజరాణి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రజా నాయకులు వలవల రాజా,బిజెపి మండల అధ్యక్షురాలు రాపాక వెంకటలక్ష్మి, కుచ్చర్ల చంటి ప్రారంభించారు. తదుపరి డా. ఈ భవాని మాట్లాడుతూ ఈరోజు సీతానగరం మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు స్కూల్స్, కాలేజీలు, అంగన్వాడీ కేంద్రాలలో 1 సం నుండి 19 సం. రాలున్న 12,889 మంది పిల్లలకు గాను 12695 మంది పిల్లలకు (98.50%) నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందని ఈరోజు బడికిరాని పిల్లలకు 5వ తారీఖున జరిగే మాపప్ రౌండ్ లో వారికి కూడా ఆల్బెండజోల్ మాత్రలు వేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె.బి.ఎన్ లక్ష్మి, ఎం.పి.హెచ్.ఈ.ఓ వైయస్. రాయుడు, పి హెచ్ ఎన్ కె.ఆదిలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ కె.సుధాకర్, ఎన్ అనురాధ, ఎం ఎల్ హెచ్ పి బేబి స్వరూప, ఏఎన్ఎంలు ఎస్ .కె. సలీమా, కె .శారద, హెల్త్ అసిస్టెంట్లు పి నందీష్, ఆశా కార్యకర్తలు దేవి, కుమారి, జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

## ముంపునకు గురైన పంట పొలాలను
# పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ

## త్వరితగతిన పంట నష్టం అంచనా వేసి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం



**సీతానగరం, సెప్టెంబర్ 28, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా సీతానగరం మండలం కాటవరం గ్రామంలో నీట మునిగిన పంట పొలాలను రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు,బత్తుల బలరామకృష్ణ స్వయంగా పరిశీలించారు. వర్షపు నీటిలో దిగి దెబ్బతిన్న వరి, ఇతర పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, తీవ్రంగా నష్టపోయిన రైతులతో మాట్లాడారు. సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల కాటవరం పరిసర ప్రాంతాల్లో రైతులు ఎంతో కష్టపడి సాగు చేసిన పంటలు నీటమునిగి తీవ్రంగా నష్టపోవడం బాధాకరం. రైతాంగాన్ని అన్ని వేళలా ఆదుకోవడమే మన కూటమి ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం. ఏ ఒక్క రైతు ధైర్యం కోల్పోవాల్సిన అవసరం లేదు, ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.అలాగే, క్షేత్రస్థాయిలో ఉన్న వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో ఆయన మాట్లాడి, వెంటనే ముంపునకు గురైన ప్రతి ఎకరాన్ని పరిశీలించి త్వరితగతిన పంట నష్టం అంచనా వేసి సమగ్ర రిపోర్ట్ సిద్ధం చేయాలని ఆదేశించా రు. అధికారుల నివేదిక ఆధారంగా నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకూ ప్రభుత్వ పరంగా తగిన పరిహారం మరియు సహాయక చర్యలు అందేలా చూస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు.



# రణబాలి డాక్యుమెంటరీ ఫస్ట్ ఎపిసోడ్ వచ్చేసింది..

## మనం మర్చిపోయిన కథతో..




టాలీవుడ్ డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాయన్ దర్శకత్వంలో హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మిక జంటగా నటిస్తున్న చిత్రం 'రణబాలి'. కొన్నాళ్లుగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం ఇప్పుడు ఎట్టకేలకు అక్టోబర్ 16 విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన టీజర్, అలాగే ఏందయ్యా సామీ ఫుల్ సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా నటిస్తున్న ప్రతిష్టాత్మక పీరియాడికల్ డ్రామా చిత్రం 'రణబాలి'. డైరెక్టర్ రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ మూవీ ప్రేక్షకుల్లో అపారమైన అంచనాలను పెంచుతోంది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషన్స్‌లో భాగంగా చిత్ర బృందం "నెవర్ ఫర్గెట్ – ది ట్రూత్ సిరీస్"పేరిట ప్రత్యేక డాక్యుమెంటరీ సిరీస్‌ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన వివరాలను ఇదివరకే చిత్రయూనిట్ ప్రకటించింది. తాజాగా విడుదలైన ఈ సిరీస్ మొదటి భాగం '**Truth 1: The Famine We Forgot**' పేరుతో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు మేకర్స్. బ్రిటిష్ పాలన కాలంలో భారతదేశం ఎదుర్కొన్న అత్యంత భయంకరమైన కరువు కాటకాలను, దాని వెనుక ఉన్న చారిత్రక వాస్తవాలను ఈ వీడియోలో ఎంతో అద్భుతంగా వివరించారు. బ్రిటిష్ పాలకుల దోపిడీ విధానాల వల్ల నాడు మన దేశంలో సంభవించిన ఘోరమైన కరువుల పరిస్థితులను ఈ డాక్యుమెంటరీ ద్వారా చూపించారు. 'రణబాలి' చిత్ర కథనం బ్రిటిష్ పాలనా కాలం నాటి చారిత్రక సంఘటనల ఆధారంగా సాగుతుందని, ఆనాటి ప్రజల ఆవేదన మరియు పోరాటాలను ఆవిష్కరిస్తుందని ఈ వీడియో స్పష్టం చేస్తోంది. కేవలం వినోదమే కాకుండా, మన చరిత్రలో దాగివున్న నిజాయితీ గల నిజాలను ఎంతో భావోద్వేగంగా వెండితెరపై ఆవిష్కరించబోతున్నట్లు ఈ వీడియో ద్వారా మేకర్స్ సంకేతాలు ఇచ్చారు. విజయ్ దేవరకొండ , రష్మిక కాంబినేషన్, దానికితోడు చారిత్రక నేపథ్యంతో కూడిన గ్రిప్పింగ్ కథాంశం ఉండటంతో ఈ సినిమాపై సినీ అభిమానులలో భారీ క్రేజ్ నెలకొంది. తాజాగా విడుదలైన ఈ 'ట్రూత్ 1' డాక్యుమెంటరీ వీడియో సోషల్ మీడియాలో విశేష ఆదరణ పొందుతూ వైరల్ అవుతోంది.

## 13ఏళ్లుగా అతనితో రిలేషన్‌లో ఉన్నా..

# అందుకే బయటపెట్టలేదు

## తాప్సీ పన్ను



సినీ తారల వ్యక్తిగత జీవితం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి అభిమానుల్లో ఎప్పుడూ ఉంటుంది. అయితే కొందరు మాత్రం కెమెరాల ముందు ఎంత యాక్టివ్‌గా ఉన్నా.. తమ పర్సనల్ లైఫ్‌ను మాత్రం చాలా ప్రైవేట్‌గా ఉంచుతారు. అలాంటి వారిలో బాలీవుడ్ నటి తాప్సీ పన్ను కూడా ఒకరు. సినీ తారల వ్యక్తిగత జీవితం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి అభిమానుల్లో ఎప్పుడూ ఉంటుంది. అయితే కొందరు మాత్రం కెమెరాల ముందు ఎంత యాక్టివ్‌గా ఉన్నా.. తమ పర్సనల్ లైఫ్‌ను మాత్రం చాలా ప్రైవేట్‌గా ఉంచుతారు. అలాంటి వారిలో బాలీవుడ్ నటి తాప్సీ పన్ను కూడా ఒకరు. తన సినిమాలు, కెరీర్‌కు సంబంధించిన విషయాలను అభిమానులతో పంచుకునే ఈ ముద్దుగుమ్మ.. వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాల్లో మాత్రం బయటపెట్టదు. తాప్సీ పన్ను.. మాజీ డెన్మార్క్ ప్రొఫెషనల్ బ్యాడ్మింటన్ ప్లేయర్, కోచ్ మథియాస్ బోయ్ తో చాలాకాలంగా రిలేషన్‌షిప్‌లో ఉన్న సంగతి తెలిసిందే. వీరిద్దరి బంధం దాదాపు 13 ఏళ్లుగా కొనసాగుతోంది. 2024లో వీరి వివాహం జరిగినప్పటికీ, పెళ్లికి సంబంధించిన విషయాలను తాప్సీ పెద్దగా బయటకు తీసుకురాలేదు. సోషల్ మీడియాలోనూ తన వ్యక్తిగత జీవితాన్ని చాలా తక్కువగా చూపిస్తుంటుంది ఈ అమ్మడు. ఇటీవల ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో తాప్సీ తన రిలేషన్‌షిప్ గురించి ఆసక్తికర విషయాలను వెల్లడించింది. తన వివాహ బంధానికి పునాది ఏంటో చెబుతూ.. పరస్పర గౌరవమే తమ బంధానికి ప్రధాన కారణమని స్పష్టం చేసింది. తాను బాలీవుడ్‌లో అడుగుపెట్టిన సమయంలోనే మథియాస్‌తో తన రిలేషన్‌షిప్ ప్రారంభమైందని తాప్సీ తెలిపింది. ఇన్నేళ్లుగా కలిసి ప్రయాణించిన తమ బంధంపై తనకు పూర్తి నమ్మకం ఉందని చెప్పింది. జీవితంలో తీసుకున్న నిర్ణయాల్లో మథియాస్‌ను ఎంచుకోవడం అత్యంత సంతృప్తినిచ్చిన నిర్ణయమని ఈ అమ్మడు పేర్కొంది. తన కుటుంబం తనకు జీవితంలో లభించిన వరమైతే.. కెరీర్ అనుకోకుండా వచ్చిన అవకాశం అని, కానీ జీవిత భాగస్వామిని మాత్రం తానే ఎంచుకున్నానని తాప్సీ చెప్పింది. అందుకే ఈ నిర్ణయంపై తనకు ఎంతో గర్వంగా ఉందని చెప్పుకొచ్చింది. మథియాస్‌తో తమ అనుబంధం గురించి మాట్లాడిన తాప్సీ.. ఇన్నేళ్లుగా తమ మధ్య ఎంతో భద్రత, నమ్మకం ఏర్పడిందని తెలిపింది. అయితే వీటన్నింటికంటే ముఖ్యంగా ఒకరిపై మరొకరికి ఉన్న గౌరవమే తమ బంధాన్ని బలంగా నిలబెట్టిందని చెప్పింది. అలాగే సినీ పరిశ్రమలో పనిచేస్తున్న పలువురు తమ జీవితంలో ప్రేమను వెతుక్కుంటున్నారని తాప్సీ పేర్కొంది. అయితే అదే సమయంలో సంబంధాలను ఎక్కువకాలం కొనసాగించడం ప్రస్తుతం మరింత కష్టంగా మారుతోందని ఆమె అభిప్రాయపడింది. తాత్కాలిక ఆనందాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నామా.? అనే ప్రశ్నను కూడా ఆమె ప్రస్తావించింది. తన వ్యక్తిగత అనుభవం మాత్రం దీనికి భిన్నంగా ఉందని తెలిపింది. తమ బంధం ఇన్నేళ్లుగా కొనసాగడానికి పరస్పర గౌరవం, అవగాహన, నమ్మకమే కారణమని తాప్సీ చెప్పుకొచ్చింది.

# వెస్టిండీస్‌పై సిక్సర్ల వర్షం.. తన రికార్డును తానే బద్దలు కొట్టిన విరాట్ కోహ్లీ

వెస్టిండీస్‌తో తొలి వన్డేలో విరాట్ కోహ్లీ అద్భుత సెంచరీతో చెలరేగారు. 88 బంతుల్లో 139 పరుగులు చేసిన ఆయన 9 సిక్సర్లు బాదారు. దీంతో వన్డే ఇన్నింగ్స్‌లో తన అత్యధిక సిక్సర్ల రికార్డును తానే బద్దలు కొట్టారు. తిరువనంతపురంలో 2023లో శ్రీలంకపై కొట్టిన 8 సిక్సర్ల రికార్డును కోహ్లీ అధిగమించారు. భారత క్రికెట్ రికార్డుల వీరుడు విరాట్ కోహ్లీ మైదానంలో మరోసారి తన విశ్వరూపాన్ని ప్రదర్శించారు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీతో చెలరేగిన ఆయన, తన ఇన్నింగ్స్‌లో ఏకంగా 9 సిక్సర్లు బాదారు. ఈ భారీ సిక్సర్ల మోతతో కోహ్లీ తన కెరీర్‌లో వన్డే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన పాత రికార్డును తలకిందులు చేశారు. మూడేళ్ల క్రితం తాను సృష్టించిన రికార్డును అధిగమించి క్రికెట్ ప్రపంచాన్ని మరోసారి ఆశ్చర్యపరిచారు.

### మూడేళ్ల పాత రికార్డు బ్రేక్

గతంలో ఎన్నో చారిత్రాత్మక ఇన్నింగ్స్‌లు ఆడిన కోహ్లీ, హోబర్ట్ వేదికగా మలింగ బౌలింగ్‌లో చెలరేగిన మ్యాచ్‌లో గానీ, పాకిస్థాన్ పై 183 పరుగుల వీరవిహారం చేసిన మ్యాచ్‌లో గానీ ఇన్ని సిక్సర్లు బాదలేదు. కానీ తాజాగా తిరువనంతపురంలో జరిగిన మ్యాచ్‌లో కేవలం 88 బంతుల్లో 139 పరుగులు సాధించిన ఆయన ఏకంగా 9 సిక్సర్లు కొట్టారు. దీనిద్వారా ఒకే వన్డే ఇన్నింగ్స్‌లో తాను సాధించిన అత్యధిక సిక్సర్ల రికార్డును తానే స్వయంగా బద్దలు కొట్టారు.

### తిరువనంతపురం ప్రత్యేక అనుబంధం

తిరువనంతపురం మైదానం కోహ్లీ బ్యాటింగ్‌కు ఎంతగానో సరిపోతుందనేది ఈ గణాంకాల ద్వారా మరోసారి నిరూపితమైంది. సరిగ్గా మూడేళ్ల క్రితం అంటే 2023 సంవత్సరంలో శ్రీలంకపై ఇదే వేదికపై ఆడిన కోహ్లీ 8




సిక్సర్లు బాదారు. ఇప్పుడు అదే స్టేడియంలో వెస్టిండీస్‌పై 9 సిక్సర్లు కొట్టి తన వ్యక్తిగత రికార్డును మరింత మెరుగుపరుచుకున్నారు. అంతేకాకుండా 2013లో ఆస్ట్రేలియాపై 7 సిక్సర్లు, 2025లో రాంచీలో దక్షిణాఫ్రికాపై 7 సిక్సర్లు బాదిన రికార్డులు ఆయన పేరిట ఉన్నాయి.

### దూకుడు పెంచిన రన్ మెషిన్

టెస్ట్ అలాగే టీ20 అంతర్జాతీయ క్రికెట్ ఫార్మాట్ల నుంచి వైదొందిన తర్వాత విరాట్ కోహ్లీ తన వన్డే ఆడే శైలిని పూర్తిగా మార్చుకున్నారు. గత ఒకటిన్నర సంవత్సరాలుగా ఆయన మరింత దూకుడుగా, ఆవేశపూరితంగా బ్యాటింగ్ చేస్తున్నారు. క్రీజులో కుదురుకున్న తర్వాత బౌలర్లపై విరుచుకుపడుతూ భారీ షాట్లు బాదడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ దూకుడే ఆయనను వన్డేల్లో సరికొత్త శిఖరాలకు చేర్చుతోంది.

### అంతర్జాతీయ క్రికెట్‌లో 15 వేల పరుగులు పూర్తి

వెస్టిండీస్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో సెంచరీ బాదడం ద్వారా విరాట్ కోహ్లీ తన అంతర్జాతీయ కెరీర్‌లో అద్భుతమైన మైలురాయిని తాకారు. ఈ మ్యాచ్‌తో ఆయన అంతర్జాతీయ క్రికెట్‌లో 15 వేల పరుగుల ఘనతను సాధించారు. అంతేకాకుండా తన ఖాతాలో మొత్తం 86 శతకాలను చేర్చుకున్నారు. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 100 సెంచరీల చారిత్రాత్మక రికార్డుకు కోహ్లీ కేవలం 14 శతకాల దూరంలో నిలిచారు.

### క్రికెట్ అభిమానుల్లో భారీ అంచనాలు

సచిన్ టెండూల్కర్ ఆల్ టైమ్ రికార్డును విరాట్ కోహ్లీ అందుకోగలరా అనే అంశంపై ఇప్పుడు క్రీడా వర్గాలలో తీవ్ర చర్చ జరుగుతోంది. కోహ్లీ ప్రస్తుతం ప్రదర్శిస్తున్న భీకరమైన ఫామ్ చూస్తుంటే ఆ రికార్డును బద్దలు కొట్టడం ఆయనకు పెద్ద కష్టమేమీ కాదని అభిమానులు గట్టిగా నమ్ముతున్నారు. రోజురోజుకూ సరికొత్త రికార్డులు సృష్టిస్తున్న రన్ మెషిన్ ఆటతీరు రాబోయే రోజుల్లో క్రికెట్ చరిత్రలో నిలిచిపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# డబ్ల్యూపీఎల్ 2027 రిటెన్షన్ జాబితా విడుదల.. స్టార్ ప్లేయర్లకు షాకిచ్చిన ఆర్‌సీబీ, ఢిల్లీ క్యాపిటల్స్




మహిళా ప్రీమియర్ లీగ్ తదుపరి సీజన్ కోసం ఐదు జట్లు తమ రిటెన్షన్ జాబితాలను ప్రకటించాయి. ఆర్‌సీబీ, ఢిల్లీ క్యాపిటల్స్ పలువురు స్టార్ ఆటగాళ్లను విడుదల చేయగా, కీలక ప్లేయర్లను కొనసాగించాయి. ముంబై ఇండియన్స్, గుజరాత్ జెయింట్స్, యూపీ వారియర్స్ కూడా తమ జట్లలో మార్పులు చేశాయి. అక్టోబర్ 28న కొచ్చిలో మినీ వేలం జరగనుంది. మహిళా ప్రీమియర్ లీగ్ తదుపరి సీజన్ కోసం టోర్నమెంట్‌లో పాల్గొనే ఐదు ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను అధికారికంగా విడుదల చేశాయి. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ వంటి ప్రముఖ జట్లు కొందరు సీనియర్, స్టార్ ఆటగాళ్లను తమ జట్టు నుంచి విడుదల చేసి అందరికీ షాక్ ఇచ్చాయి. ఆయా జట్లు అక్టోబర్ 28న కొచ్చిలో జరగనున్న మినీ వేలానికి ముందే తమ జట్లను ప్రక్షాళన చేసుకునే పనిలో పడ్డాయి. ఈ టోర్నమెంట్ 2027 జనవరి 14 నుంచి ఫిబ్రవరి 7 వరకు నిర్వహించనున్నారు.

### ఆర్సీబీ సంచలన నిర్ణయాలు

గత ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు రాబోయే సీజన్ కోసం కీలక మార్పులు చేసింది. ఈ జట్టు లిన్సే స్మిత్, గ్రేస్ హారిస్, దయాలన్ హేమలత, గౌతమి నాయక్ లాంటి ఆటగాళ్లను రిలీజ్ చేసింది. ముఖ్యంగా గ్రేస్ హారిస్ లాంటి స్టార్ ప్లేయర్‌ను జట్టు నుంచి బయటకు పంపడం చర్చనీయాంశమైంది. మరోవైపు స్మృతి మంధాన, రిచా ఘోష్, శ్రేయంకా పాటిల్, పూజా వస్త్రకర్, లారెన్ బెల్ లాంటి కీలక ఆటగాళ్లను ఆర్సీబీ తమ వద్దే అలంకరించుకుంది.

### ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు నుంచి పెద్ద ఆటగాళ్లకు గుడ్ బై

ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీ కూడా పలువురు ప్రముఖ ఆటగాళ్లకు వీడ్కోలు పలికింది. ఎలానా కింగ్, అన్లా సృజన, లీజెల్ లీ, ప్రగతి సింగ్, స్నేహ రాణా, తాన్యా భాటియా లాంటి స్టార్లను జట్టు నుంచి విడుదల చేశారు. ముఖ్యంగా లీజెల్ లీ, స్నేహ రాణా లాంటి సీనియర్లు జట్టు నుంచి బయటకు వెళ్లడం గమనార్హం. అదే సమయంలో షెఫాలీ వర్మ, జెమిమా రోడ్రిగ్స్, మారిజానే కాప్, అనబెల్ సదర్లాండ్ లాంటి స్టార్లను ఢిల్లీ జట్టు రిటైన్ చేసుకుంది.

### ముంబై ఇండియన్స్, గుజరాత్ జట్ల జాబితా

రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబై ఇండియన్స్ జట్టు జి.కమలినీ, మి?? ఇల్లింగ్‌వర్త్, క్రాంతి రెడ్డి, పూనమ్ ఖేమ్నార్, సైకా ఇషాక్, త్రివేణి వశిష్టలను రిలీజ్ చేసింది. అయితే హర్మన్‌ప్రీత్ కౌర్, అ?లియా కెర్, హేలీ మాథ్యూస్, నాట్ సైవర్-బ్రంట్, షబ్నిమ్ ఇస్మాయిల్ లాంటి మ్యాచ్ విన్నర్లను అలాగే అంటిపెట్టుకుంది. ఇక గుజరాత్ జెయింట్స్ తరఫున డాని వ్యాట్-హాడ్జ్, ఆయుషి సోని, టిటాస్ సాధు, శివాని సింగ్ వెళ్ళిపోగా, యాష్లే గార్డనర్, బెత్ మూనీ, రేణుకా సింగ్, సోఫీ డివైన్ జట్టులోనే కొనసాగుతున్నారు.

### యూపీ వారియర్స్ ప్రక్షాళన

యూపీ వారియర్స్ జట్టు ఆశా శోభన, శ్వేతా సహ్రావత్, కిరణ్ నవ్‌గిరే, డియాండ్రా డాటిన్, ఎమీ జోన్స్, క్లోట్రాయోన్ లాంటి ఆటగాళ్లను విడుదల చేసింది. అయితే దీప్తి శర్మ, హర్లీన్ డియోల్, మేగ్ లానింగ్, సోఫీ ఎక్లెస్టన్ లాంటి స్టార్ ఆటగాళ్లను మాత్రం పక్కన పెట్టుకుంది. ఏ ఫ్రాంచైజీ అయినా గరిష్టంగా 18 మంది ఆటగాళ్లను తమ జట్టులో ఉంచుకోవచ్చు. ఇందులో గరిష్టంగా 6 మంది విదేశీ ఆటగాళ్లు ఉండేందుకు నిబంధనలు అనుమతిస్తాయి.




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com